



# మనం

చిత్తూరు | తిరుపతి | శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

8 పేజీలు

బుధవారం 30, అక్టోబరు 2024










## నగర అభివృద్ధికి కలసి కట్టుగా పనిచేద్దాం.

**ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు.**



పవిత్ర పుణ్యక్షేత్రమైన తిరుపతి నగర అభివృద్ధికి, పరిశుభ్రతకు అందరూ కలసికట్టుగా పనిచేద్దామని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు అన్నారు. నగర అభివృద్ధికి చేయాల్సిన పనులపై నగరపాలక సంస్థ కార్యాలయంలో కమిషనర్ ఎన్.మౌర్యతో కలసి అన్ని విభాగాల అధికారులతో ఎమ్మెల్యే సమీక్షా సమావేశం నిర్వహించారు. నగరంలో ఇంజినీరింగ్ విభాగంలో ఆధ్వర్యంలో జరుగుతున్న పనులు, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న పారిశుధ్య పనుల గూర్చి, నగరంలో పన్నుల వసూళ్ళు, టౌన్ ప్లానింగ్ ఆధ్వర్యంలో నగర సుందరీకరణకు చేస్తున్న పనుల వివరాలను ఆయా విభాగాల అధికారులతో పాటు కమిషనర్ ఎన్.మౌర్య పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా ఎమ్మెల్యేకు వివరించారు. ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ పుణ్యక్షేత్రమైన తిరుపతిని పరిశుభ్రంగా ఉంచేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. అభివృద్ధి పనుల్లో కార్పోరేటర్లను భాగస్వామ్యం చేసుకోవాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. నగరంలోని 38 మురికివాడల అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆయన కోరారు. నగరంలోని అంతర్గత రోడ్ల నిర్మాణం, మరమ్మతులు వెంటనే చేయాలని అన్నారు. విద్యుత్ దీపాల నిర్వహణ సక్రమంగా చేయాలని ఆయన కోరారు. నగర శివారు ప్రాంతాలను అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. వాటర్ పైప్, డ్రెయినేజీ పైప్ లైన్లు కలసి నీటి కలుషితం లేకుండా చూడాలని అన్నారు. మాస్టర్ ప్లాన్ రోడ్ల ఏర్పాటులో జరిగిన పొరపాట్లను గుర్తించాలని టౌన్ ప్లానింగ్ అధికారులను ఆదేశించారు. యుడిఎస్, తాగునీరు, రోడ్ల నిర్మాణం, మరమ్మతులకు అవసరమైన నిధులకు సంబంధించిన ప్రతిపాదనలను రెడీ చేస్తే సిఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ల దృష్టికి తీసుకెళ్ళి నిధులు తీసుకొచ్చేందుకు కృషి చేస్తామని ఆయన చెప్పారు. రాజకీయాలకు అతీతంగా ప్రజలకు మేలు జరిగేలా అన్ని అభివృద్ధి పనులు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, సెక్రటరీ రాధిక, రెవెన్యూ ఆఫీసర్స్ సేతుమాధవ్, రవి, డి.సి.పి. మహాపాత్ర, వెటర్నరీ ఆఫీసర్ నాగేంద్ర, మేనేజర్ హసీమ్, డి.ఈ.లు, ఏసిపి లు, తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమ ప్రభుత్వం

**సంక్షేమం మరియు అభివృద్ధి సమ పాళ్లలో అమలుకు కట్టుబడిన మన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు**

**దీపావళి నుండి మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్ అమలుకు శ్రీకారం**

**తిరుపతి జిల్లా అభివృద్ధికి అన్ని విధాల కృషి చేస్తా: మంత్రి అనగాని సత్య ప్రసాద్**

తిరుపతిటౌన్, అక్టోబర్ 29,మనం ప్రతినిధి: కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమ ప్రభుత్వం అని, సంక్షేమం మరియు అభివృద్ధి సమపాళ్లలో అమలుకు కట్టుబడిన మన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని, తిరుపతి జిల్లా అభివృద్ధికి అన్ని విధాల కృషి చేస్తానని తిరుపతి జిల్లా ఇంఛార్జి మంత్రి మరియు రెవెన్యూ రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖ మంత్రి వర్యులు అనగాని సత్య ప్రసాద్ పేర్కొన్నారు.



మంగళవారం మధ్యాహ్నం స్థానిక కలెక్టరేట్ నందు తిరుపతి జిల్లాలో అమలు చేస్తున్న ప్రభుత్వ సంక్షేమ మరియు అభివృద్ధి పథకాల అమలుపై తిరుపతి జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్, జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు లతో కలిసి జిల్లా అధికారులతో తిరుపతి జిల్లా ఇంఛార్జి మంత్రి మరియు రెవెన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖ మంత్రి వర్యులు సమీక్ష సమావేశం నిర్వహించగా చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాద రావు, ఎమ్మెల్యేలు ఆరని శ్రీనివాసులు, పులివర్తి నాని, బొజ్జల సుధీర్ రెడ్డి, పాశం సునీల్ కుమార్, కొరుగొండ్ల రామకృష్ణ, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ తదితర

7లో

# రాయలేలిన చంద్రగిరికి పూర్వ వైభవాన్ని తీసుకొస్తాం..

**నియోజకవర్గ సర్వతోముఖాభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తాం..**

**పల్లె ప్రాంతాల ప్రగతికి బాటలు వేస్తాం, అభివృద్ధిని పరుగులు పెట్టిస్థాం**

**చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని ఉద్ఘాటన**

చంద్రగిరి: శ్రీకృష్ణదేవరాయల వారు పాలించిన చంద్రగిరి నియోజకవర్గానికి పూర్వ వైభవం తీసుకొస్తామని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి నాని ఉద్ఘాటించారు. తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సభ్యత్వ నమోదు, అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి,.. మంగళవారం

7లో






## పి ఎం స్వానిది అవార్డును కైవసం చేసుకున్న కావలి పురపాలకం

**సహకరించిన ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపిన మున్సిపల్ కమిషనర్**

కావలి, మనం న్యూస్: ప్రధానమంత్రి ఆత్మ నిర్భయ నిధి పథకం నకు రాష్ట్రస్థాయిలో కావలి మున్సిపాలిటీ నిలచి అవార్డు కైవసం చేసుకోవడం సంతోషకరం అని మున్సిపల్ కమిషనర్ శ్రవణ్ కుమార్ తెలిపారు. అందుకు సహకరించిన కావలి శాసన సభ్యులు దగుమాటి వెంకట కృష్ణారెడ్డికి కావలి మున్సిపల్ కమిషనర్ శ్రావణ్ కుమార్ ధన్యవాదాలు తెలియజేశారు. మంగళవారం విజయవాడ లోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో మున్సిపల్ కమిషనర్ శ్రావణ్ కుమార్ అవార్డును సొంతం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. శాసనసభ్యులు కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ప్రధానమంత్రి ఆత్మ నిర్భయ నిధి పథకం పీఎం స్వానిది క్రింద కావలి పురపాలక సంఘం పరిధిలోని 3,467 మంది తోపుడు బండ్ల వ్యాపారులకు ఒక్కొక్కరికి పదివేల రూపాయల చొప్పున రుణాలు మంజూరు చేయడమైనది అన్నారు. అందులో రుణాలు సక్రమముగా చెల్లించిన 1,1 54 మందికి 20వేల రూపాయలు చొప్పున మరియు అందులో రుణాలు సక్రమముగా చెల్లించిన 145 మందికి 30 వేల రూపాయలు చొప్పున రుణాలను ఇప్పించుటలో విశిష్ట కృషి చేసినందుకుగాను రాష్ట్రస్థాయిలోని 15 పురపాలక సంఘముల లో, కావలి పురపాలక సంఘము కూడా అవార్డు పొందుటకు ఎంపిక కావడం జరిగింది అన్నారు. ఈ అవార్డు కార్యక్రమం మంగళవారం విజయవాడ నగరంలోని తుమ్మలపల్లి కళాక్షేత్రం నందు నిర్వహించడం జరిగిందనీ, ఈ అవార్డును మంత్రివర్యులు పొంగులురీ నారాయణ చేతులమీదుగా స్వీకరించడం జరిగింది అన్నారు. ఈ అవార్డును పొందుటకు పూర్తిగా సహకరించిన కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకటకృష్ణారెడ్డికి కావలి పురపాలక సంఘము తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు.



## భవన నిర్మాణాలను తనిఖీ చేసిన కమిషనర్

నెల్లూరు,మనం న్యూస్, (కార్పోరేషన్): నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో మార్టిగేజ్ విడుదలకు అర్జీలు అందిన భవనాలను కమిషనర్ సూర్యతేజ మంగళవారం తనిఖీ చేశారు. జగదీష్ నగర్, చిల్డ్రన్స్ పార్క్ రోడ్డు, పొదలకూరు రోడ్డు, పోలీసు కాలనీ తదితర ప్రాంతాలలోని తనఖా విడుదల భవనాలకు సంబంధించి అన్ని దస్తావేజులను క్షుణ్ణంగా పరిశీలించారు. భవన నిర్మాణాలకు సంబంధించి కమిషనర్ దగ్గరుండి క్షుణ్ణంగా పరిశీలించి, ప్లానింగ్ సెక్రటరీల చేత కొలతలు కూడా వేయించడం జరిగింది.

## తూచ్... మేము వస్తున్నాం...

# అన్ని సర్దుకోండి..!?




**ప్రైవేట్ ఆసుపత్రులకు ముందస్తు సమాచారంతో వెళ్లిన వైద్యాధికారులు..!?**

**నెలవారి మామూళ్లకు న్యాయం చేశారంటు వైద్య శాఖ అధికారులుపై ప్రజలు పెదవి విరుపు ...!?**

**ప్రైవేట్ ఆసుపత్రుల తనిఖీలలో వైద్య శాఖ అధికారుల పనితీరుపై సర్వత్రా విమర్శలు.**

నాయుడుపేట, అక్టోబర్ 29, మనం న్యూస్: పత్రికల్లో వార్తలు వచ్చాయి...! మీరు మామూళ్లు ఇస్తున్న విషయం బహిర్గతం అయిపోయింది...! ఇక రాక తప్పదు... ఈ విషయంలో తూచ్...! మీకు ఏదోలా న్యాయం చేస్తాం...! మా మనిషి వస్తారు...! మీకు ఇబ్బంది లేకుండా చేస్తారు...! మీరే ప్రధానమైన సమస్యలను మేము వచ్చే లోపు సరి చేసుకోండి...! జిల్లా కలెక్టర్ కు తప్పుడు నివేదికలైన అందించి మీకు ఇబ్బంది లేకుండా చేస్తాం...! మేము బయలుదేరుతున్నాం... మీరు అప్రమత్తంగా ఉండండి...! ఈ తంతంతా తిరుపతి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు నాయుడుపేట ప్రైవేట్ హాస్పిటల్ ల తనిఖీలకు వచ్చిన సందర్భంలో వ్యవహరించిన తీరుపై ప్రజలలో జరిగిన చర్చ . నాయుడుపేట పట్టణంలో ఉన్న కొన్ని ప్రైవేటు ఆసుపత్రులు రోగుల పట్ల నిలువు దోపిడీ చేసి కోట్ల రూపాయలకు కూడబెట్టుకున్నారనే చర్చ పట్టణంలో జోరుగా జరుగుతుంది. నిబంధనలకు విరుద్ధంగా కొంతమంది సామాజిక వర్గాల పరపతితో ప్రైవేట్ ఆస్పత్రిలను నడుపుతూ రోగులను నిలువు దోపిడికి గురి చేస్తున్నారనే విషయం పట్టణంలో జోరందుకుంది. సంబంధిత శాఖల అధికారులకు నెలవారి మామూళ్లను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో విధులు నిర్వహించే ఓ వ్యక్తి వసూలు చేసి ఉన్నతాధికారులకు అందిస్తున్నారనే ఆరోపణలు చక్కర్లు కొడుతున్నాయి. నాయుడుపేటలో ఉన్న ప్రైవేటు ఆసుపత్రిల్లో ఎక్కువ శాతం నిబంధనలకు విరుద్ధంగా మందుల దుకాణాలు, రక్త పరీక్ష కేంద్రాలు నడుపుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ కేంద్రాలలో అనుభవము లేని వ్యక్తులను తక్కువ వేతనానికి యాజమాన్యాలు నియమించుకుని అధిక శాతం లో తప్పుడు నివేదికలతో రోగులను భయభ్రాంతులను గురిచేసి వేల రూపాయలు గుంజుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. చిన్నపాటి రోగానికి కొన్ని ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్ళిన రోగుల పట్ల వైద్యులు కర్కసికంగా వ్యవహరిస్తూ అవసరమలేని పరీక్షలను చేయించి వేల రూపాయలు వసూలు చేసుకుంటూ కోట్ల రూపాయలకు పడగలెత్తారనే ఆరోపణలు బహిరంగంగా ఉన్నాయి. ఇదంతా ఓ తంతు అయితే కొన్ని ప్రైవేటు ఆసుపత్రిల్లో జరిగే తప్పులను సరి చేసుకునేందుకు జిల్లా వైద్యశాఖ అధికారులకు ఆయా ఆసుపత్రుల యాజమాన్యాలు పరపతి తో కూడిన ప్రలోభాలు గురిచేసి పబ్బం గడుపుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఇవన్నీ నిత్య సత్యాలే అన్న మాటలు ప్రజలు చర్చించుకోవడం మరో విశేషం. కానీ కొన్ని ప్రైవేటు ఆసుపత్రులు నిలువు దోపిడీని జిల్లా వైద్యశాఖ అధికారులకు రోగులు ఎవరైనా ఫిర్యాదు చేస్తే పట్టించుకోకుండా నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. ఈ విషయాలన్నీ పత్రికల్లో బహిర్గతమైతే నామమాత్రపు తనిఖీలు చేపట్టేందుకు జిల్లా వైద్య శాఖ అధికారులు సిద్ధపడతారనే విమర్శలు ఉన్నాయి. దీంతో ఆయా ప్రైవేట్ ఆస్పత్రుల వైద్యులకు, యాజమాన్యాలకు ముందస్తు సమాచారం అందించి నామమాత్రపు తనిఖీలు చేపట్టి జిల్లా కలెక్టర్ కు తప్పుడు నివేదికలు అందిస్తున్నారనే ఆరోపణలు బలంగా ఉన్నాయి. తనిఖీలు చేపట్టిన ఆసుపత్రి యాజమాన్యాలతో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు చీకటి ఒప్పందాలు చేసుకొని అన్ని బాగున్నాయి అని భుజం తట్టి వెళుతున్నారనే ఆరోపణలు బలంగా ఉన్నాయి. ప్రైవేట్ ఆస్పత్రుల తనిఖీలకు వచ్చిన అధికారులు ప్రచార పర్వంతో వస్తూ తూతూ మంత్రంగా తనిఖీలు చేపట్టి వెళుతున్న విధానంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం. దేవుడు తర్వాత దేవుడు వైద్యులు అన్న మాటలకు విలువిచ్చి ప్రజలు నమ్మకముతో ఉంటే ఆ నమ్మకాన్ని వైద్యులతో

7లో

# ప్రతి ఒక్కరి ఆదాయం రెండింతలు చేయాలి




**మంత్రి నారాయణ**

నెల్లూరు మనం న్యూస్ (కార్పోరేషన్): ప్రతి ఒక్కరి ఆదాయం రెండింతలు చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లక్ష్యంగా పెట్టుకున్నట్లు రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. మంగళవారం తుమ్మలపల్లి కళాక్షేత్రం లో ఏపీ మెప్మా ఆధ్వర్యంలో పీఎం స్వనిధి - ప్రైజ్ అవార్డుల కార్యక్రమం జరిగింది.పీఎం స్వనిధి పథకం సమర్ధంగా అమలు చేసిన మున్సి పాలిటీలు, బ్యాంకులకు జాతీయ,రాష్ట్ర స్థాయి అవార్డులను మంత్రి నారాయణ ప్రధానం చేశారు. ఈసందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ పేదల ను ఆర్దికంగా పైకి తీసుకురావడానికి ఈ పథకం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. తక్కువ రుణాలు సకాలంలో చెల్లిస్తే పెద్ద మొత్తంలో మళ్ళీ రుణాలు పొందవచ్చు అన్నారు. బ్యాంకుల నుంచి 7 శాతం వడ్డీ సబ్సిడీ వస్తుందని ప్రతి ఒక్కరి ఆదాయం రెండింతలు చేయాలని సీఎం లక్ష్యంగా పెట్టుకున్నారని మంత్రి తెలిపారు .మెప్మా, డ్వాక్రా ఆదాయం రెండింతలు చేయాలని సీఎం చంద్రబాబు లక్ష్యంగా పెట్టుకున్నారు. డ్వాక్రా,మెప్మా మహిళలు పెద్ద వ్యాపారాలు చేసేలా ప్రణా ళికలు రచిస్తున్నాం అని అన్నారు.రాష్ట్రంలో ఉన్న పొదుపు మహిళలు వ్యాపారాలు చేస్తే ...రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందుతుందని తెలిపారు.పీఎం స్వనిధి పథకం కింద 5లక్షల 48వేల 957 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. దరఖాస్తుల్లో 5 లక్షల 2వేల 894 మంది పేదలకు రుణాలిచ్చారు అని అన్నారు. పీఎం స్వనిధి అమలులో జాతీయ,రాష్ట్ర స్థాయిలో ఉత్తమ పనితీరు కనపరిచిన అధికారులు,బ్యాంకర్లకు మంత్రి నారాయణ అభినందనలు తెలిపారు.

# తిరుమల శ్రీవారిని దర్శించుకున్న తిరుపతి జిల్లా ఇంఛార్జి మంత్రి మరియు రెవెన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్

తిరుమల, అక్టోబర్ 29 నేటి మంగళవారం ఉదయం తిరుమల శ్రీవారిని వి ఐ పి విరామ సమయంలో తిరుపతి జిల్లా గౌ. ఇంఛార్జి మంత్రి మరియు రెవెన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ దర్శించుకున్నారు. వీరి వెంట ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి,కోడూరు బాలసుబ్రమణ్యం, తదితరులు ఉన్నారు.





# బడుగు బలహీన వర్గాల పార్టీ తెలుగుదేశం పార్టీ..

**ప్రజల మధ్య నుండి వచ్చిన నేను.. ఎమ్మెల్యేగా ప్రజల సమస్యలు తీర్చడం నా భాధ్యత..**

**ప్రతి కార్యకర్తకు అండగా నిలవడమే నారా చంద్రబాబు నాయుడు ధ్యేయం..**

**పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్..**





బంగారుపాలెం అక్టోబర్ 29 మనం న్యూస్: పూతలపట్టు నియోజకవర్గం ప్రజల మధ్య నుండి వచ్చిన నేను.. ఎమ్మెల్యేగా ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడం, వారి సమస్యలు తీర్చడం నా భాధ్యతని, ప్రతి ఇంటికి పెద్ద బిడ్డనై సమస్యలు పరిష్కరిస్తానంటూ పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ గారు హామీ ఇచ్చారు. మంగళవారం ఉదయం పూతలపట్టు నియోజకవర్గం, బంగారుపాళ్యం మండలం, రాగిమానుపెంట, కీరమంద, కొదలమడుగు, బండ్లదొడ్డి గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంను పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ శ్రీ కలికిరి మురళీమోహన్ గారు ప్రారంభించారు. ముందుగా సైనిగుంటలో కొలువైయున్న కొండమ్మ తల్లిని దర్శించి అమ్మవారి ఆశీస్సులు అందుకున్నారు. అనంతరం కొదలమడుగు గ్రామంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్ళు అర్పించారు. అనంతరం టిడిపి సభ్యత్వ నమోదు ఆవశ్యకతను నాయకులకు, కార్యకర్తలకు, ప్రజలకు ఆయన వివరించారు. ప్రతి ఒక్కరూ సభ్యత్వ నమోదు చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా స్థానిక శాసనసభ్యులు మురళీమోహన్ గారి సమక్షంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఎన్.పి.ధరణీ నాయుడు, ఎన్.పి. విక్రమ్, కోక ప్రకాష్ నాయుడు, ఆర్. మోహన్ నాయుడు, ఆర్. సాంబశివ నాయుడు, వి.శేఖర్ బాబులు లక్ష రూపాయలు చొప్పున చెల్లించి తెలుగుదేశం పార్టీ శాశ్వత సభ్యత్వం పొందారు. మరికొందరు 100 రూపాయలు చొప్పున చెల్లించి పార్టీ సభ్యత్వం పొందగా, మరికొందరు పార్టీ సభ్యత్వంను పునరుద్ధరణ చేసుకున్నారు. టిడిపి సభ్యత్వాల నమోదు కార్యక్రమాలకు విచ్చేసిన స్థానిక శాసనసభ్యులు మురళీమోహన్ గారు ప్రజల నుండి విన్నతులు స్వీకరించి, ప్రజల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. కొదలమడుగు గ్రామానికి శ్మశానం మంజూరు చేసిన ఆయన, గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి పని కల్పించాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. ఈ సందర్భంగా పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ గారు ప్రసంగిస్తూ.. బడుగు, బలహీనవర్గాల పార్టీ తెలుగుదేశం పార్టీ ఒక్కటేనని, ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉండేందుకు సభ్యత్వం ముఖ్యమని, టిడిపి సభ్యత్వం పొందిన వారికి ప్రమాద భీమా రూ.2 లక్షల నుండి రూ.5 లక్షలకు పెంచడం జరిగిందని, అదే విధంగా చనిపోయిన కార్యకర్త అంత్యక్రియలకు రూ.10 వేల అందించడం జరుగుతుందని, ప్రతి ఒక్కరూ టిడిపి సభ్యత్వం చేసుకోవాలని టిడిపిని బలపరుచుకోవాలని కోరారు. రాగిమానుపెంట ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు మొదటి దశలోనే 20 లక్షల నిధులతో ట్యాంకు, బంగారుపాలెం నుండి రాగిమానుపెంట గ్రామం వరకూ రోడ్డును మంజూరు చేసినట్లు చెప్పారు. గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందన్నారు. ప్రజల మధ్య నుండి వచ్చిన నేను.. ఎమ్మెల్యేగా ప్రజల సమస్యలు తీర్చడం నా బాధ్యతని తెలిపారు. ప్రతి ఇంటికి పెద్ద బిడ్డనై సమస్యలు పరిష్కరిస్తానని పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ గారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బంగారుపాళ్యం మండల పార్టీ అధ్యక్షులు ఎన్.పి. జయప్రకాష్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి జనార్ధన్ గౌడ్, క్లస్టర్ ఇంఛార్జ్ ఎన్.పి.ధరణీ నాయుడు, యువనాయకులు ఎన్.పి.విక్రమ్ మరియు మండల నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై శ్రద్ధగా పని చేద్దాం



**ఎమ్మెల్యే షాజహాన్ భాష**

రామసముద్రం, అక్టోబర్ 29 మనం న్యూస్ :ప్రజా సమస్యల పై శ్రద్ధగా పనిచేద్దాం ఎమ్మెల్యే షాజహాన్ భాష మండల కేంద్రంలోని స్తానిక ఎంపిడిఓ కార్యాలయంలో నిర్వహించిన రామస ˇముద్రం మండల సర్వసభ్య సమావేశంకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే షాజహాన్ భాష. అధికారులతో మండలంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాల్సిన విధి విధానాలను చర్చించారు. తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడి ఏర్పాటై న నాలుగు నెలల ఎవరిది లోనే రాష్ట్రంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, వందల కోట్ల రూపాయల వ్యయంతో రాష్ట్ర వ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాలలో సిమెంట్ రోడ్లు నిర్మాణం చేపట్టడం జరిగిందని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ అధికారులు ఉద్యోగులు చిత్తశుద్ధితో పని చేయాలని పిలుపునిచ్చారు. తెలుగుదేశం ప్రభుత్వంలో ప్రజా సమస్యల పరిష్కారానికి పెద్ద పీట వేస్తారని అన్నారు.. మండలంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులు చొరవ చూపించాలని సూచించారు.. మండల పరిధిలో 47 కొత్త సిసి రోడ్లు నిర్మాణం పనులను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు..ఈ సర్వసభ్య ఎంపిపి కుసుమ కుమారి, వైస్ ఎంపిపి వెంకటరమణ రెడ్డి, టిడిపి మండల అధ్యక్షుడు విజయ్ కుమార్ గౌడ్, మాజీ మండల అధ్యక్షులు కృష్ణంరాజు, నారాయణ రెడ్డి, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి చిన్న స్వామి, సీనియర్ నాయకులు రాజేష్ స్వామి, డాక్టర్ శివ కుమార్ రెడ్డి,, తహశీల్దార్ నిర్మలాదేవి, ఎంపిడిఓ బాను ప్రసాద్, వ్యవసాయ శాఖ ఎఓ మోహన్ కుమార్, ఐసిడిఎస్ సూపర్ వైజర్ చంద్రకాం తమ్మ,ఎస్సై వెంకటసుబ్బయ్య, హౌసింగ్ ఎఇ రాజేశ్వరీ,ఎపిఒ గౌరీశంకర్, మెడికల్ ఆఫీసర్ లీలావతి, మరియు మండల స్థాయి, పంచాయతీ స్థాయి అధికారులు,మండల ఉమ్మడి కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్లో మహిళలపై పెరుగుతున్న అఘాయిత్యాలపై చర్యలు తీసుకోండి

**జాతీయ మానవ హక్కుల కమిషన్ చైర్మన్, మహిళా కమిషన్ చైర్మన్ లను కలిసిన తిరుపతి ఎంపీ గురుమూర్తి**



ప్రభుత్వ మార్పు తర్వాత ఆంధ్రప్రదేశ్లో మహిళలపై అఘాయిత్యాలు పెరుగుతున్నాయని, శాంతిభద్రతలు క్షీణించాయని మహిళల రక్షణ కోసం జాతీయ మహిళా కమిషన్ జోక్యం అవసరమని తిరుపతి ఎంపీ గురుమూర్తి, అరకు ఎంపీ గుమ్మా తనూజా రాణి, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి నేడు ఢిల్లీ లోని జాతీయ మానవ హక్కుల కమిషన్ చెర్మన్, మహిళా కమిషన్ చైర్మన్ ను కలిశారు.

తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి, అత్యాచారం, హత్యల కారణంగా విషాదకర రీతిలో మహిళలు ప్రాణాలు కోల్పోయిన కేసులు 77 నమోదయ్యాయని, ఈ పరిస్థితి రాష్ట్రంలోని మహిళల భద్రతను తీవ్రంగా ప్రభావితం చేసిందని చాలా మంది పగటిపూట కూడా తిరిగేందుకు భయపడుతున్నారని వారికీ వివరించారు.

ఆందోళనకరంగా ఇలాంటి ఘోరమైన సంఘటనలు జరిగినప్పటికీ, ఈ నేరాలను పరిష్కరించడంలో, బాధితులకు న్యాయం జరిగేలా రాష్ట్ర ప్రభుత్వం నిబద్ధతతో వ్యవహరించడం లేదని చైర్మన్ కి తెలియజేసారు. ముఖ్యమంత్రి, హోం మంత్రితో సహా ప్రభుత్వంలోని ముఖ్య నాయకులు ఇసుక, మద్యం అక్రమ దోపిడీ వ్యాపారం, ప్రతిపక్షాలను అణచివేయడం వంటి ఇతర కార్యకలాపాలలో నిమగ్నమై ఉన్నారని, ఈ నిర్లక్ష్య ధోరణితో రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించడం తోపాటు మహిళల భద్రతకు తీవ్ర ముప్పు ఏర్పడిందని వారి దృష్టికి తీసుకెళ్లారు.

అంతేకాకుండా, మహిళలకు మెరుగైన రక్షణను అందించడానికి, సత్వర న్యాయం అందించడానికి ప్రత్యేకంగా రూపొందించిన దిశా చట్టాన్ని నిర్వీర్యం చేసి దిశా అమలులో కీలకమైన విభాగాలైన దిశా పోలీస్ స్టేషన్లు, దిశ చొరవతో సంబంధం ఉన్న పబ్లిక్ ప్రాసిక్యూటర్లు తీసివేయబడ్డాయని వివరించారు అలాగే మహిళలకు ఎంతో ఉపయుక్తంగా ఉన్నటువంటి దిశా యాప్ ని కూడా రద్దు చేసారని ఇరువురికీ వివరించారు. మహిళలకు కట్టుదిట్టమైన రక్షణ చర్యలను అమలు చేయడానికి, దిశా కార్యక్రమాలను పునరుద్ధరించడానికి మరియు రాష్ట్రంలోని మహిళల విశ్వాసాన్ని పునరుద్ధరించడానికి చురుకుగా పని చేయడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని ఆదేశించాలని తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలని జాతీయ మానవ హక్కుల కమిషన్, జాతీయ మహిళా కమిషన్ ని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున కోరామని తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి తెలియజేసారు.

# టాస్క్ ఫోర్సు ఉద్యోగులతో ఎస్పీ దర్బార్



తిరుపతి క్రైమ్,29అక్టోబర్,మనం ప్రతినిధి: ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధక టాస్క్ ఫోర్సు ఉద్యోగులతో టాస్క్ ఫోర్సు ఎస్పీ పీ శ్రీనివాస్ మంగళవారం దర్బార్ నిర్వహించారు. టాస్క్ ఫోర్సు ఇన్చార్జి, తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బారాయుడు ఆదేశాల మేరకు ఎస్పీ దర్బార్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలొ తిరుపతి ఉద్యోగులతో పాటు, టాస్క్ ఫోర్సు సబ్ కంట్రోల్ కార్యాలయాలు కడప, సానిపాయ, రైల్వే కోడూరు సిబ్బంది జూమ్ ద్వారా దర్బార్ లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ పీ శ్రీనివాస్ మాట్లాడుతూ విధి నిర్వహణలో పాటించాల్సిన నిబంధనలు గురించి వివరించారు. ఉద్యోగులు పోరబాట్లకు తావు లేకుండా, ఏ విధంగా విధులు నిర్వహించాలనే అంశంపై దిశానిర్దేశం చేశారు. అరుదైన ఎర్రచందనాన్ని శేషాచలం అడవుల్లో సంరక్షించడం ఉద్యోగుల బాధ్యతగా పేర్కొన్నారు. అటవీ శాఖతో సమన్వయం చేసుకోవడంపై ఆయన కీలక సూచనలు ఇచ్చారు. దీని తర్వాత ఉద్యోగుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఉద్యోగులు తమ సమస్యలను తెలియజేయగా, అప్పటికప్పుడే కొన్ని సమస్యలు పరిష్కరించారు. ఈ సమావేశంలో ఇంకా డీఎస్పీ బాలిరెడ్డి, ఎసీఎఫ్ శ్రీనివాస్, ఆర్ఐ సురేష్ కుమార్ రెడ్డి, సీఐ సురేష్ కుమార్, ఎఫ్ఆర్ఓలు, ఆర్ఎస్ఐలు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.




## ద్రావిడ విద్యాలయంలో ఎండోమెంట్ఉపన్యాసకార్యక్రమం



కుప్పం అక్టోబర్29 మనం న్యూస్: ద్రావిడ విశ్వవిద్యాలయంలో ఎండోమెంట్ ఉపన్యాసం ఇంగ్లీష్ డిపార్ట్మెంట్ ద్వారా జరిగింది. ఈ సందర్భంగా ఉపకులపతి ఆచార్య దొరస్వామి మాట్లాడుతూ మొదటి కాల్పనిక డిటెక్టివ్ కానప్పటికీ, షెర్లాక్ హెూమ్స్ నిస్సందేహంగా బాగా ప్రసిద్ధి చెందాడు. 1990ల నాటికి, 25,000 రంగస్థల అనుసరణలు, చలనచిత్రాలు, టెలివిజన్ నిర్మాణాలు మరియు ప్రచురణలు డిటెక్టివ్ను కలిగి ఉన్నాయి అని వివరించారు.గౌరవ అతిథిగా బెంగళూరు విశ్వవిద్యాలయం ఆచార్య చిత్రా పనిక్కర్ ఎండోమెంట్ ఉపన్యాసంలో ఒక సాంస్కృతిక విధానం షెర్లాక్ కథలు అనే అంశంపై కొన్ని కథలను వివరించారు.ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య కిరణ్ కుమార్ అకడమిక్ డీన్ ఆచార్య శ్యామలా, స్కూల్ డీన్ ఆచార్య శివకుమార్, శాఖాధిపతి ఆచార్య రాజేంద్ర ప్రసాద్ మరియు బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## వృద్ధులకు,వికలాంగులకు చలికోట్లు పంపిణీ కార్యక్రమం



కుప్పం అక్టోబర్ 29 మనం న్యూస్: కుప్పం మునిసిపాలిటీ కి సంబంధించి సమాచారం సొసైటీ సభ్యుడు అర్హాన్ జన్మదిన సందర్భంగా మంగళవారం రోడ్డు పక్కన ఉంటున్న వృద్ధులకు, వికలాంగులకు చలికోట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సొసైటీ సభ్యులు మాట్లాడుతూ... ప్రస్తుతం పట్టణంలో చలి తీవ్రత అధికంగా ఉందని ఈ సందర్భంగా వృద్ధులకు, వికలాంగులకు చలికోట్లు పంపిణీ చేశామన్నారు. రానున్న రోజుల్లో మరి కొంతమందికి పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. సమాజ సేవలో ప్రధానమైనది మానవసేవని తోటి మనిషికి సేవ చేయడంలో కలిగే ఆనందం ఎనలేనిదని అన్నారు. పేదలకు సేవ చేయడం, సహకరించడంలో కలిగే సంతృప్తి కంటే గొప్పది ఏదీ లేదని అన్నారు. ఆ దిశగానే ప్రతి ఏటా శీతాకాలంలో వృద్ధులకు దుప్పట్లు, చలి దుస్తులను పంపిణీ చేస్తున్నామని అన్నారు. కుప్పం సమాచారం సొసైటీ సభ్యుల అధ్వర్యంలో ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేస్తూ సమాజానికి తమకు తోచిన సహాయం చేస్తామని సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గని, సురేష్, ఖలీం, ఫైరోజ్, లాలు, సోము తదితరులు పాల్గొన్నారు.?

## కుప్పంలో తిరుపతి గంగమ్మ దేవాలయంలో హుండీ లెక్కింపు కార్యక్రమం



కుప్పం అక్టోబర్ 29 మనం న్యూస్: కుప్పం మునిసిపాలిటీ కి సంబంధించి తిరుపతి గంగమ్మ దేవాలయంలో హుండీ లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు ఈ లెక్కింపు లో భాగంగాహుండీ ఆదాయం 9,36,070 రూపాయలుబంగారం 40,100 ,వెండి 0.280 గ్రాములువచ్చిందని దేవాలయ శాఖ అధికారులు తెలియజేసినారు ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు ,మరియు తిరుపతి గంగమ్మ గుడి మాజీ చైర్మన్లు, డైరెక్టర్లు, పూజారుల బృందం తదితరులుపాల్గొన్నారు.

## చేశ్విక పుట్టినరోజు సందర్భంగా వృద్ధులకు అల్పాహారం వితరణ





ఐరాల అక్టోబర్ 29 మనం న్యూస్: ఐరాల మండలం పొలకల పంచాయతీ తాళంబెడువారి పల్లి (శెట్టి వారి పల్లి) సహృదయ చారిటబుల్ ట్రస్ట్ వృద్ధాశ్రమ నందు మంగళవారం ఐరాల మండలం మండలం గోవిందు రెడ్డి పల్లి పంచాయతీ నయనం పల్లికి చెందిన వినోద్, శిరీష దంపతుల కుమార్తె చేస్విక పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి, వృద్ధులకు పంచిపెట్టారు. అలాగే వృద్ధులకు అల్పాహారం అందించారు. ఈ సందర్భంగా సహృదయ చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ వి. సుమతి మాట్లాడుతూ వృద్ధులకు అల్పాహారం అందించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.


## కుప్పం డిగ్రీ కళాశాలలో ఘనంగా ముందస్తు దీపావళి సంబరాలు





కుప్పం అక్టోబర్ 29 మనం న్యూస్: కుప్పం డిగ్రీ కళాశాలలో ఫ్రీ దివాళి పేరుతో దీపావళిని అంగరంగ వైభవంగా నిర్వహించారు ఈ సందర్భంగా పూలతో రంగవల్లులతో మరియు మట్టి దీపాలతో కళాశాలను అలంకరించారు ఈ సందర్భంగా వైఫ్ చైర్మన్ సాగర్ రాజ్ మాట్లాడుతూ చెడుపై మంచి సాధించిన విజయాన్ని ప్రస్తావిస్తూ విద్యార్థి ఉన్నత విలువలతో కూడిన జీవిత మార్గాన్ని తమ వారందరినీ జీవితాలలో వెలుగులు నింపి అందరికీ ఆదర్శప్రాయం కావాలని తెలిపారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సుధారాణి,పి ఆర్ ఓ ప్రవీణ్ కుమార్, అధ్యాపకులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.


## "రాస్" ద్వారా వరద బాధితుల పునరావాసం కోసం ముఖ్యమంత్రి సహాయనిధికి రూ.50 లక్షలు విరాళం అందజేత



రాష్ట్రీయ సేవాసమతి (రాస్) తిరుపతి ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్. వెంకటరత్నం గారు, సంయుక్త కార్యదర్శి ఎం.మమత, సూపరింటెండెంట్ వి.నాగరాజు గౌరవనీయులైన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబునాయుడు గారిని అమరావతిలో కలసి విజయవాడలో సంభవించిన వరద విపత్తు బాధితుల పునరావాసం కోసం ముఖ్యమంత్రి సహాయ నిధికి నిన్న విరాళంగా రూ.50,00,000/-( 50 లక్షల రూపాయలు మాత్రమే) డిమాండ్ డ్రాఫ్ట్ ను 20 సూత్రాల పథకం మాజీ చైర్మన్ టి ,శేష సాయిబాబు గార్ల సమక్షంలో అందజేశారు . ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్ . వెంకటరత్నం మాట్లాడుతూ ఈ సామాజిక ప్రయోజనం కోసం తమ వంతు సహకారం అందించడానికి స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన అసంఖ్యాక లబ్ధిదారులకు, ముఖ్యంగా సంస్థ యొక్క మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు, రైతు లబ్ధిదారులకు మరియు తిరుపతి రాస్ ఐ.సి.డి.ఎస్ ప్రాజెక్టు యొక్క అంగన్ వాడీ కార్యకర్తలు మరియు సహాయకులకు, సంస్థ సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు.

అనంతరం విపత్తును అధిగమించేందుకు ప్రభుత్వం చేస్తున్న కృషికి అనుబంధంగా రాష్ట్రీయ సేవా సమితి చేస్తున్న చొరవపట్ల గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు వర్షం వ్యక్తం చేస్తూ, "రాస్" సంస్థ యొక్క కార్యక్రమాలకు ప్రభుత్వం తరఫున మరియు తన వ్యక్తిగత తరపున పూర్తి సహకారం అందిస్తానని గౌరవ ముఖ్యమంత్రి వర్యులు హామీ ఇచ్చారు.

## భక్తులకు టీటీడీ ఈవో దీపావళి శుభాకాంక్షలు



తిరుపతి(టీటీడి),29అక్టోబర్,మనం ప్రతినిధి: ఈనెల 31వ తేదిన దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని టీటీడీ ఈవో శ్రీ జె.శ్యామలరావు ప్రపంచవ్యాప్తంగా ఉన్న శ్రీవారి భక్తులకు శుభాకాంక్షలు తెలియజేశారు. కలియుగ ప్రత్యక్ష దైవమని శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ఈ దీపావళి అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని, అందరూ సుఖశాంతులతో ఉండాలని ఆకాంక్షించారు. చెడుపై సాధించిన విజయానికి గుర్తుగా దీపావళి పర్వదినాన్ని జరుపుకుంటారని తెలిపారు. అందరూ ధర్మమార్గంలో నడవడం ద్వారా శ్రీవారి కృపకు పాత్రులు కావాలని టీటీడీ ఈవో కోరారు.

## నవంబరు 7న మిక్సిడ్ రైస్ టెండర్ మరియు వేలం

తిరుపతి(టీటీడి),29అక్టోబర్,మనం ప్రతినిధి: తిరుమల శ్రీవారి ఆలయంతోపాటు ఇతర అనుబంధ ఆలయాలకు హుండి ద్వారా భక్తులు కానుకగా సమర్పించిన బియ్యంను నవంబరు 7వ తేదీన టెండర్ మరియు వేలం వేయనున్నారు. ఇందులో మిక్సిడ్ బియ్యం 13,880 కేజిలు టెండర్ మరియు వేలంలో ఉంచనున్నారు. ఆసక్తి గలవారు నవంబరు 7వ తేదీలోపు "కార్యనిర్వహణాధికారి, టీటీడీ" పేరిట రూ. 25,000/- ఈఎండి, సీల్డ్ టెండర్‌తో పాటు తిరుపతిలోని మార్కెటింగ్ విభాగం, జనరల్ మేనేజర్(వేలం) కార్యాలయంలో సమర్పించాల్సి ఉంటుంది. అదేరోజు మధ్యాహ్నం 3.30 గంటలకు టెండర్లను తెరవడం జరుగుతుంది. ఇతర వివరాలకు తిరుపతిలోని టిటిడి మార్కెటింగ్ కార్యాలయాన్ని 0877-2264429, నంబర్లలో కార్యాలయం వేళల్లో, టిటిడి వెబ్‌సైట్ www.tirumala.org సంప్రదించగలరు.

## అయ్యప్ప భక్తుల చే భజన కార్యక్రమం



పలమనేరు మనం న్యూస్ అక్టోబర్ 29: పలమనేరు మండలం గంగవరం పంచాయతీ మామడుగు నందు అయ్యప్ప భక్తులు మంగళవారం ఘనంగా భజన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా అయ్యప్ప దీక్ష మాలలు వేసిన స్వాములు మంగళవారం భక్తిశ్రద్ధలతో భజన కార్యక్రమంలో తోపాటు శివాలయం ప్రాంగణం నందుపూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో దీక్ష మాలలు వేసిన స్వాములచే భజన కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగాస్వాములకు పాదపూజలతో పాటు భక్తి మాలలు వేసుకున్న స్వాములచే నిత్యం 41 రోజులపాటు భక్తిశ్రద్ధలతో నిమ నిష్టలతో కూడిన స్వాములందరూ ఇరుముడిని ధరించి శబరిమల కి వెళ్ళనున్నారు.

## నవంబరు 2 నుంచి డిసెంబరు 1వ తేదీ వరకు శ్రీకపిలేశ్వరాలయంలో కార్తీకమాస విశేష పూజ హోమ మహోత్సవాలు



తిరుపతి(టీటీడి),29అక్టోబర్,మనం ప్రతినిధి:: పవిత్రమైన కార్తీక మాసాన్ని పురస్కరించుకుని లోకకల్యాణం కోసం తిరుపతిలోని శ్రీకపిలేశ్వరస్వామివారి ఆలయంలో నవంబరు 2 నుంచి డిసెంబరు 1వ తేదీ వరకు నెల రోజుల పాటు విశేషపూజ హోమ మహోత్సవాలు జరుగనున్నాయి. నవంబరు 2వ తేదీన హోమ మహోత్సవాలకు శాస్త్రోక్తంగా అంకురార్పణ జరుగనుంది. నవంబరు 2 నుంచి 4వ తేదీ వరకు మొదటగా శ్రీగణపతిస్వామివారి హోమం, నవంబరు 5 నుండి 7వ తేదీ వరకు శ్రీసుబ్రమణ్యస్వామివారి హోమం, నవంబరు 8న శ్రీదక్షిణామూర్తి స్వామివారి హోమం, నవంబరు 9న శ్రీ నవగ్రహ హోమం జరుగనున్నాయి. అదేవిధంగా నవంబరు 10 నుంచి 18వ తేదీ వరకు శ్రీ కామాక్షి అమ్మవారి హోమం(చండీహోమం), నవంబరు 19 నుంచి 29వ తేదీ వరకు శ్రీ కపిలేశ్వర స్వామివారి హోమం(రుద్రహోమం), నవంబరు 30న శ్రీకాలభైరవ స్వామివారి హోమం, డిసెంబరు 1న శ్రీచండికేశ్వరస్వామివారి హోమం, త్రిశూలస్నానం, పంచమూర్తుల తిరువీధి ఉత్సవం నిర్వహించనున్నారు.

గృహస్తులు (ఇద్దరు) రూ.500/- చెల్లించి ఒక రోజు హోమంలో పాల్గొనవచ్చు. గృహస్తులకు ఒక ఉత్తరీయం, ఒక రవికె, అన్నప్రసాదం అందజేస్తారు. ఈ హోమాల్లో పాల్గొనే గృహస్తులు కచ్చితంగా సంప్రదాయ వస్త్రధారణలో రావాల్సి ఉంటుంది. ఈ హోమాల్లో భాగంగా నవంబరు 7న శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రమణ్యస్వామివారి కల్యాణం, నవంబరు 29న మాస శివరాత్రి నాడు శ్రీ శివపార్వతుల కల్యాణోత్సవం జరుగనున్నాయి.

హోమ మహోత్సవాలకు విశేష ఆదరణ : శ్రీ కపిలేశ్వరాలయంలో టీటీడీ నిర్వహిస్తున్న హోమ మహోత్సవాలకు భక్తుల నుంచి విశేష ఆదరణ లభిస్తోంది. 2012వ సంవత్సరంలో ఈ హోమాలను టీటీడీ ప్రారంభించింది. ఈ హోమాల్లో పాల్గొంటున్న భక్తుల సంఖ్య ప్రతి ఏడాదీ పెరుగుతోంది. ఈ హోమాలను సొంతంగా చేయించుకోవాలంటే ఖర్చుతో కూడుకున్న పనికావడంతో భక్తుల సౌకర్యార్థం సామూహికంగా ఈ హోమాలను టీటీడీ నిర్వహిస్తోంది.

## శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారికి వైభవంగా పవిత్ర సమర్పణ







చంద్రగిరి, అక్టోబర్ 29, మనం న్యూస్ : శ్రీనివాసమంగాపురంలోని శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో రెండో రోజైన మంగళవారం పవిత్రోత్సవాలు వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి పవిత్ర సమర్పణ చేశారు.

ఉదయం స్వామివారిని సుప్రభాతంతో మేల్కొలిపి, తోమాల సేవ, కొలువు, పంచాంగశ్రవణం, సహస్రనామార్చన నిర్వహించారు. అనంతరం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవారి ఉత్సవర్లను కల్యాణమండపంలోని యాగశాలకు వేంచేపు చేశారు. ఇందులో భాగంగా పుణ్యాహవచనం, పంచగవ్యారాధన, రక్షాబంధనం, అన్నప్రాసాయానం నిర్వహించారు. ఉదయం 11 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం వేడుకగా జరిగింది. ఉత్సవమూర్తులకు పాలు, పెరుగు, తేనె, చందనం, కొబ్బరినీళ్లతో విశేషంగా అభిషేకం చేశారు. అనంతరం మధ్యాహ్నం 12 నుండి 1 గంట వరకు ఆలయంలోని మూలవర్లకు, ఉత్సవర్లకు శాస్త్రోక్తంగా పవిత్ర సమర్పణ చేశారు. అనంతరం సాయంత్రం లక్ష్మి భూదేవి సమేత స్వామీ వారు బంగారు తిరుచ్చిపై ఆలయ మాడవీధుల్లో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రత్యేక శ్రేణి డెప్యూటీ ఈవో వరలక్ష్మి, ఏఈవో గోపీనాథ్, ఆలయ సూపరింటెండెంట్ రమేష్, ఆలయ అధికారి కిరణ్ కుమార్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# మానవత్వమే 'మతం'

**'శాంతి'మంత్రమే వేదాల సారాంశం**

**వార్షిక బడ్జెట్‌లో కళలకు నిధులివ్వాలి**

**కళాకారులకు టిటిడి అవకాశాలివ్వాలి**

**'ఆధ్యాత్మిక సమ్మేళనం' రాష్ట్ర సదస్సులో వక్తలు**



'మానవత్వమే మతం.. వేదాల సారంశం అంతా 'శాంతి'మంత్ర ఉపదేశమే.. కలసి బతకడం.. కలసి భోంచేయడం.. కలసి నైపుణ్యాన్ని పెంచుకోవడం.. కలసి జ్ఞానాన్ని పంచుకోవడమే తప్ప ఎక్కడా కుల మత ప్రస్తావన లేదు.. మానవత్వానికి మించింది లేదని సనాతన ధర్మం చెబుతుంది.. దేశ సంస్కృతి సంప్రదాయాలను, జానపద కళలను కాపాడుతూ భవిష్యత్ తరాలకు వాటిని అందించాలన్న తపనతోనే ఈ భక్తి ఉద్యమం ప్రారంభమయ్యింది.. భక్తిని దేశవ్యాప్తంగా ముందుకు తీసుకెళు తున్న కళాకారుల పట్ల కాస్తంతైనా ఈ ప్రభుత్వాలకు కనికరం లేదు.. సమైక్యతను ప్రచారం చేయడమే ఆధ్యాత్మిక సమ్మేళనం ఉద్దేశ్యం' అని వక్తలు ఉద్ఘాటించారు.. అందరికీ ఆరాదణ హక్కు ఉండాలని, దైవ అన్వేషణలో మానవత్వాన్ని పెంపొందించాలన్నారు. అన్నమయ్య కళాక్షేత్రం ఆధ్వర్యంలో తిరుపతి వేమన విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో 'ఆధ్యాత్మిక సమ్మేళనం' రాష్ట్రస్థాయి సదస్సు జానపద కళాకారుల సంఘం అధ్యక్షులు విసి వెంకటయ్య అధ్యక్షతన మంగళవారం ఉదయం జరిగింది. అన్నమయ్య కళాక్షేత్రం పీఠాధిపతి శ్రీశ్రీ విజయ శంకరస్వామి మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరూ దైవ భక్తులేనని, దేవుడి దగ్గరి తేడాలు వద్దన్నారు. దేవుడి కోసం, దైవ ప్రచారం కోసం నిరంతరం పని చేస్తున్న జానపద కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలని, టిటిడిలో, వివిధ ఆలయాల్లో వారికి విరివిగా అవకాశాలు ఇవ్వాలని కోరారు. తిరుపతిలో ఆధ్యాత్మిక పవిత్రత దెబ్బతింటుందని, సమాజం బాగుండాలంటే హరినామ సంకీర్తనం నిరంతరం జరగాలని, తిరుమల తిరుపతి పుణ్యక్షేత్రాల్లో భక్తిబృందాలకు అవకాశం కల్పించాలన్నారు. ఆధ్యాత్మిక క్షేత్రాలైన పాపనాశనం, గోవిందరాజుల గుడి, కపిలతీర్థం, రాములవారి గుడి తదితర టిటిడి అనుబంధ ఆలయాల్లో హరినామ సంకీర్తనలను పెంచి కళాకారులకు అవకాశం కల్పించాలన్నారు. మాజీ ఎంఎల్‌సి ఎంవిఎస్ శర్మ ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. దేవుడికి ఎలా దగ్గరవ్వాలా, ఎలా ఉపశమనం, ఊరట పొందాలా? అని సామాన్య భక్తిజనం ఆలోచిస్తుంటే, అధికారంలో ఉన్న ప్రభుత్వాలు 'సనాతనానికి' అన్యాయం జరిగిందని స్వయానా డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ చెప్పడం ఏంటన్నారు. సనాతన ధర్మం గురించి పవన్‌కల్యాణ్ తెలుసుకుని మాట్లాడి ఉంటే బాగుండేదన్నారు. సాక్షాత్తు రాష్ట్రపతినే దేవాలయంలోకి రానీయని స్థితి దేశంలో ఉండడం సరైనది కాదన్నారు. వారు వేరే మతం, మనకు శత్రువులు అనేలా పాలకులు వ్యవహరించడం ప్రజల మధ్య విద్వేషాలకు దారి తీస్తాయన్నారు. మతాన్ని రాజకీయాలకు వేదికగా వాడుకోవడం బాధాకరమన్నారు. నాలుగువేల సంవత్సరాల గ్రంథాలన్నీ పరిశీలిస్తే ఎక్కడా కులమతాల ప్రస్తావన లేదన్నారు. అసలు ఏ గ్రంథంలోనూ హిందూమతం లేదన్నారు. హిందువులు చేసే 'వ్రతం' సమాజం సమతుల్యంగా, అందరూ సమానంగా పంచుకుని సహకారంతో బతకాలి అని 'రుతం' చెబుతుందని, 'రుతం' నుంచి వచ్చిందే 'వ్రతం' అన్నారు. లేని మతాన్ని అందరికీ ఆపాదిస్తూ విషపూరితమైన 'విద్వేషాన్ని' పాలకులు నింపుతున్నారన్నారు. మనిషిలో దేవుని చూడాలని రామకృష్ణ పరమహంస చెప్పారని, అదే మన వారసత్వమని వివేకానంద, శంకరాచార్యులు, అన్నమయ్య చెప్పారన్నారు. ఒకప్పుడు సతీ సహగమనం ఉండేదని, వితంతు వివాహాలు జరిగేవి కావని, దేవుడ్ని చూడటానికి అందరికీ ఆలయాల్లోకి ప్రవేశం లేదన్నారు. ఈ దురాచారాలకు వ్యతిరేకంగా పోరాడటం వల్లనే అవన్నీ రూపుమాపుతూ వచ్చాయన్నారు. మతం పేరుతో పెత్తనం చేస్తూ, భక్తిని వ్యాపారం చేస్తున్నారన్నారు. ఎంతో భక్తితో సామాన్యులు ఏడుకొండల స్వామికి తలనీలాలను సమర్పిస్తే, వాటిని వేలం వేయడం ద్వారా టిటిడికి 375 కోట్ల ఆదాయం వచ్చిందన్నారు. అయితే భక్తితో వ్యాపారం చేస్తూ సామాన్యునికి దేవుడ్ని దూరం చేయడం అన్యాయమన్నారు. టిటిడి 'బైలా'లోనే ఆడపిల్లలకు చదువు నేర్పించాలని, ఉచిత వైద్యం అందించాలని, బలహీనులకు సేవచేయడమే అత్యున్నత సేవని, మానవసేవే దైవసేవని చెబుతున్నా, పెత్తనం చేయాలనుకున్నవారు 'మనుధర్మశాస్త్రం' పేరు చెప్పి పుట్టుక పేరుతో కులాలు సృష్టించారన్నారు. ఆరాధనా హక్కు అందరికీ ఉండాలని, భక్తి పేరుతో వ్యాపారం చేయరాదని, రాష్ట్రంలోని అన్ని దేవాలయాల్లో ధూపదీప నైవేద్యం మెరుగుపడేలా జీర్ణోద్ధరణ నిధులు కేటాయించాలని దేవాదాయ శాఖ దృష్టికి తీసుకెళ్లాలన్నారు. జానపద కళాకారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి బంగారు మురళి మాట్లాడుతూ మన పని మనం చేసుకుంటూ, భజనలు, కోలాటాలు, పిల్లనగ్రోవి, పండరీ భజనలు తదితర కళారూపాలను ప్రదర్శిస్తూ దేశ సంస్కృతిని భవిష్యత్ తరాలకు అందించాలన్న భక్తి కళాఖండాలు ఉంటే, ఇప్పటి ప్రభుత్వాలు సినీ రంగానికి రాయితీలను ప్రకటిస్తుందన్నారు. వార్షిక బడ్జెట్‌లో కళాకారుల అభివృద్ధికి నిధులు కేటాయించడానికి ప్రభుత్వాలకు ఏమాత్రం మనసొప్పడం లేదన్నారు. గత 13 ఏళ్లుగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో స్వామి సన్నిధిలో 32 రకాల కళలను ప్రదర్శిస్తున్నామని, అయితే శ్రీవారి ఎదుట మన కళను ప్రదర్శించాలంటే 'డిక్లరేషన్' ఇవ్వాల్సిన పరిస్థితి ఉందన్నారు. ఎన్నో రకాల ఆంక్షలను కళాకారుల పట్ల విధిస్తున్నారన్నారు. సామాన్యులకు 'శ్రీవారి' దర్శనం మూడు రోజులు పడుతుంటే, కోటీశ్వరులకు 'పది నిమిషాల్లో' అయిపోతుందన్నారు. 'భక్తి'ని భవిష్యత్ తరాలకు అందించాలన్న తపనతో ఉన్న మనకు ఆంక్షలేంటని ప్రశ్నించారు. ఈ తారతమ్యాన్ని మనమే ప్రశ్నించాలన్నారు. ఆంక్షలు లేకుండా కళాకారులందరికీ ప్రదర్శనలు ఇచ్చేలా అవకాశం ఇస్తూ, దర్శన సౌకర్యం కల్పించాలన్నారు. ఈ సదస్సులో అన్నపూర్ణస్వామి ఆశ్రమ నిర్వాహకులు ఆంజనేయస్వామి, కాకినాడ నూకరాజ్, గోవింద పిరమిడ్ వ్యవస్థాపకులు భాస్కర్, జయభరత్ సంస్థ నిర్వాహకులు కళావతి, రాష్ట్ర నలుమూలల నుంచి కళాబృందాల గురువులు పాల్గొన్నారు. సదస్సు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని టిటిడి ఈవో శ్యామలరావుకు అందజేశారు.

## స్విమ్స్ యూనివర్శిటీ నందు ధన్వంతరి జయంతి వేడుకలు



శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) నందు 29.10.2024వ తేది మంగళవారం శ్రీ పద్మావతి ఆడిటోరియం నందు ఆయుర్వేద శాస్త్ర పితమహుడు ధన్వంతరి జయంతి వేడుకను ఘనంగా నిర్వహించినట్లు మెడికల్ సూపరింటెండెంట్ డా? రామ్ గారు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి స్విమ్స్ సంచాలకులు మరియు ఉపకులపతి డా? ఆర్.వి.కుమార్, పద్మావతి మహిళా వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా౹౹ ఉషాకళావత్, డా౹౹ వనజాక్షమ్మ, డా? రవి శంకర్ గార్లు జ్యోతిని వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ధన్వంతరి చిత్ర పటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు.

స్విమ్స్ సంచాలకులు మరియు ఉపకులపతి డా? ఆర్.వి. కుమార్ గారు మాట్లాడుతూ... ధన్వంతరి గురించి ఇప్పటి తరంలో చాలా మందికి తెలియదని. ఈ ధన్వంతరి ప్రస్తావన మన ప్రాచీన గ్రంథాల్లో, ధార్మిక ప్రచారాల్లో, వ్యావహారిక కథలతో పాటు అనేక సందర్భాల్లో వినిపిస్తుందని పేర్కొన్నారు. ధన్వంతరి జయంతిని సాధారణంగా అక్టోబర్ లేదా నవంబర్లో ఉ ంటుంది. ధన్వంతరి జయంతిని జాతీయ ఆయుర్వేద దినోత్సవంగా కూడా జరుపుకుంటామని తెలియజేశారు. ధన్వంతరి జయంతి అశ్వని మాసంలో 13వ చంద్రమాసం రోజున భగవాన్ ధన్వంతరి జన్మదినాన్ని జరుపుకుంటారని, ధన్వంతరి జయంతి అనేది ఆయుర్వేద ఔషధం యొక్క దేవుడని తన చేతిపై అమృత కలశం మరియు ఆయుర్వేద గ్రంథంతో ఉద్భవించాడని పురాణాలు మరియు వేదాలు ధన్వంతరిని దేవతల వైద్యుడిగా వర్ణించారని పేర్కొన్నారు.

కంట్రోల్ ఆఫ్ ఎగ్జామినేషన్ డా? వనజాక్షమ్మ గారు మాట్లాడుతూ-... ధన్వంతరిని విష్ణువు అవతారంగా భావిస్తారని ధన్వంతరి ఆలయం గుజరాత్, తమిళనాడు, కేరళ, మహారాష్ట్ర రాష్ట్రాల్లో మాత్రమే ఉంది. కేవలం మన దేశంలోనే కాకుండా ప్రపంచంలోని జర్మనీ, అమెరికా, రష్యా, బ్రిటన్ వంటి దేశాల్లో కూడా ధన్వంతరికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారన్నారు. నేటికీ మనలో చాలా మంది వైద్యులు తమకు వైద్యం చేసే శక్తిని పెంచమని ధన్వంతరికి ధన త్రయోదశి రోజున పూజలు చేస్తారని తెలిపారు.

ధన్వంతరి బోధనల ప్రాముఖ్యత - మూడు ప్రధాన సూత్రాలు

1. జ్ఞానానికి నిరంతర ప్రయత్నం: క్షీర సాగర మథనంలో కనిపించే అంకితభావం మనకు అన్వయించవచ్చు. ఆరోగ్యం మరియు జ్ఞానం కోసం మన ప్రయాణంలో నిరంతర ప్రయత్నం అవసరం. దేవతలు నిస్వార్థంగా ప్రజల శ్రేయస్సుకోసం అమృతం కోరినట్లు, మనం కూడా సాంకేతికతను మరియు పరిశోధనను సమాజ శ్రేయస్సుకోసం వినియోగించాలి.

2. ప్రాధాన్యతా ఆరోగ్యం: ధన్వంతరి బోధనలో ఆరోగ్య రక్షణకు ప్రాధాన్యత ఇవ్వబడింది. ఇది మన వైద్య విధానంలో ప్రాథమిక, ద్వితీయ మరియు తృతీయ నివారణ చర్యల ప్రాముఖ్యతను గుర్తించడానికి సహాయపడుతుంది. జీవనశైలిలో మార్పులు, ప్రారంభ పరీక్షలు, మరియు ఆరోగ్య జాగ్రత్తలపై అవగాహన కల్పించడం మనకు అవసరం.

3. సంపూర్ణ చికిత్స: ధన్వంతరి యొక్క ఆయుర్వేద బోధనలు మనకు శరీర, మనసు, మరియు ఆత్మను సమగ్రంగా చూసే అవసరాన్ని తెలియజేస్తాయి. వ్యాధుల్ని మాత్రమే కాకుండా, మానసిక మరియు సామాజిక పరమైన అవసరాలను కూడా దృష్టిలో పెట్టుకొని, పూర్తి ఆరోగ్య సేవలను అందించాలి.

ఈ కార్యక్రమంలో డా౹౹ వరుణ్ డా? శార్వణి, డా౹౹ రామారావు, డా౹ సుమ, డా౹౹ నిఖిత, డా౹౹ రాజు మరియు ఎస్‌ఐ మెడికల్ కాలేజీ విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. దయచేసి పత్రికలవారు ప్రచురించ ప్రార్థన.

# గ్రామాలలో పకడ్బందీగా పారిశుధ్య నిర్వహణ చేపట్టండి

**రక్షిత మంచి నీటి ట్యాంకులను 15 రోజులకు ఒకసారి క్లోరినేషన్ చేయండి**

**పన్నుల వసూళ్ల పై దృష్టి సారించండి**

**గ్రామాల పరిశుభ్రత పై శ్రద్ధ పెట్టండి**

**సచివాలయాలను తనిఖీ చేసి సిబ్బంది సమయ పాలన ను పరిశీలించండి : జిల్లా కలెక్టర్**



చిత్తూరు,అక్టోబర్ 29: గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడం, మెరుగ్గా పారిశుధ్య నిర్వహణ చేపట్టడం, పన్నుల వసూళ్లు సంబంధిత అంశాల పై ఎం పి డి ఓ లు, ఈ ఓ పిఆర్ డి లు అధిక ప్రాధాన్యత ఇస్తూ ఆ దిశగా పని చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఎం పి డి ఓ లు, ఈ ఓ పిఆర్ డి లను ఆదేశించారు.

మంగళవారం జిల్లా సచివాలయం లోని సమావేశపు మందిరం నందు ఎం పి డి ఓ లు,ఈ ఓ పి ఆర్ డి లతో ప్రజారోగ్య పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలు, పారిశుధ్య నిర్వహణ, రక్షిత మంచి నీటి సరఫరా, పన్నుల వసూళ్ళు, సి సి రోడ్డు ల పురోగతి, సచివాలయ తనిఖీ సంబంధిత అంశాల పై జిల్లా కలెక్టర్ జెడ్పి సిఈఓ రవికుమార్ నాయుడు,డి పి ఓ పార్వతి తో కలసి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజారోగ్య పరిరక్షణ కు అధిక ప్రాధాన్యత నిస్తున్నదని, ప్రతి గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు అవసరమైన చర్యలు తీసుకునేలా పంచాయతీ సెక్రెటరీ లకు దిశా నిర్దేశం చేయాలన్నారు. పారిశుధ్య లోపం కారణంగా భవిష్యత్తులో అనారోగ్య సమస్యలు తలెత్తకుండా ఉండేలా తాగునీటి ట్యాంక్ లను ప్రతి 15 రోజులకోసారి క్లోరినేషన్ చేయించాలన్నారు. కలరా,డయేరియా, హెపటైటిస్, టైఫాయిడ్ వండి వ్యాధులకు కారణమైన బాక్టీరియా, వైరస్ లు నీటి ద్వారానే వ్యాప్తి చెందుతాయని, ఈ వ్యాధులు ప్రబలకుండా ఎంపిడిఓ లు, పంచాయతీ సెక్రెటరీలు, ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వీటితో పాటు బహిరంగ మలమూత్ర విసర్జన, తాగునీటి పైప్ లు లీక్ అయి మురుగు నీటితో కలవడం ద్వారా వ్యాధులు వ్యాప్తి చెందుతాయని, పారిశుధ్య లోపం, కలుషిత నీటిని త్రాగడం ద్వారా ప్రజలు అనారోగ్యానికి గురవుతారన్నారు. క్రమం తప్పకుండా నీటిని శుద్ధి చేయడం, చెరువులు, తాగునీటి వనరులున్న ప్రాంతాలలో బహిరంగ మలమూత్ర విసర్జన అరికట్టాలన్నారు. గ్రామాలలో ఇంకనూ వ్యక్తి గత మరుగుదొడ్లు లేని వారిని గుర్తించి వీటి నిర్మాణం చేపట్టేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎంపిడిఓ లు తమ పరిధిలోని తాగునీటి ట్యాంక్ లను, ఓవర్ హెడ్ ట్యాంక్ లను ప్రతి 15 రోజులకోసారి శుద్ధి చేయించి జియో ట్యాగింగ్ ద్వారా ఫోటోలు, వీడియో లను రికార్డు చేయాలని, తదనంతరం వీటిని పరిశీలించడం జరుగుతుందన్నారు. శుద్ధి చేయని ట్యాంకుల వివరాలను డిఎం అండ్ హెచ్ఓ రిపోర్ట్ తయారు చేసి సమర్పించాలన్నారు. పంచాయతీ సెక్రెటరీలు ఏఎన్ఎం లతో సమన్వయం చేసుకుని వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. పన్నుల వసూళ్లకు సంబంధించి ఎక్కువ శ్రద్ధ చూపాలని, తద్వారా గ్రామ పంచాయతీలను మరింతగా అభివృద్ధి చేసేందుకు అవకాశం ఉంటుందని సూచించారు. గ్రామాలలో పారిశుధ్య నిర్వహణకు సంబంధించి ఉన్న వనరులన్నిటినీ సద్వినియోగం చేసుకునేందుకు ఎంపిడిఓ లు ఒక ప్రణాళికను సిద్ధం చేసుకుని అందుకు అనుగుణంగా పారిశుధ్య సిబ్బందిని, అందుకు అవసరమైన యంత్రాలను ఒక చోట చేర్చి గ్రామాన్ని పరిశుభ్రంగా చేసిన అనంతరం ప్రణాళికా ప్రకారం మరొక గ్రామాన్ని పరిశుభ్రం చేయడం ద్వారా అన్ని గ్రామాలు పరిశుభ్రంగా ఉంచేందుకు అవకాశం ఉంటుందన్నారు. పారిశుధ్య నిర్వహణ పర్యవేక్షణను జెడ్ పి సి ఈ ఓ, డి పి ఓ, ఎం పి డి ఓ లు, ఈ ఓ పి ఆర్ డి లు ఖచ్చితం గా చేయాలన్నారు. తనిఖీలకు వెళ్ళిన సమయం లో ఫీవర్ కేసులు నమోదైన వివరాలను పరిశీలించాలని, తద్వారా మండల టీం అప్రమత్తంగా ఉండేందుకు అవకాశం ఉంటుందన్నారు. సి సి రోడ్ లు మంజూరైన మండలాలలో అందుకు సంబంధించిన బిల్లులను ఎప్పటికప్పుడు అప్ లోడ్ చేయాలని ఆదేశించారు.

సచివాలయ సిబ్బంది పని తీరును పరిశీలించాలని సిబ్బంది సమయపాలన పాటిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండి ప్రభుత్వ సేవలు అందించే విధంగా క్షేత్ర స్థాయిలో పర్యటించి తగు సూచనలు చేయాలన్నారు. తనిఖీల సమయం లో సిబ్బంది హాజరు మరియు గైర్హాజరు, గ్రీవెన్స్ రిజిష్టర్ లు, ప్రభుత్వ పథకాలు లబ్ధికి అందిన దరఖాస్తులు, సంబంధిత అంశాలను క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. గైర్హాజరైన సిబ్బంది పై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# నవంబర్ మొదటి వారంలో నైపుణ్య గణన ప్రారంభం

**జిల్లా కలెక్టర్**

చిత్తూరు, అక్టోబర్ 29: గౌరవ రాష్ట్ర ముఖ్య మంత్రి వర్యులు ప్రతిష్టాత్మకం గా చేపట్టిన నైపుణ్య గణన (%ంఎఅశ్రీశ్రీ ఎవఅ-ంబం%) సర్వే జిల్లాలో నవంబర్ మొదటి వారంలో ప్రారంభించటం జరుగుతుందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు. మంగళవారం జిల్లా సచివాలయంలోని సమావేశ మందిరంలో నైపుణ్య గణన పై జిల్లా కలెక్టర్ ఎం పి డి ఓలు, సంబంధిత అధికారులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మండల, మున్సిపల్ స్థాయిలో ఎంపిడిఓ లు, మున్సిపల్ కమిషనర్ల ఆధ్వర్యంలో నైపుణ్య గణన పై సచివాలయం ఉద్యోగులకు శిక్షణ ఇవ్వటం జరుగుతుందని తెలిపారు. సర్వే నందు 15 నుండి 59 సంవత్సరాలు వయసు గల వారి నుండి సమగ్ర సమాచారం తీసుకోవడం జరుగుతుంది, దీని ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. గ్రామ సచివాలయాలు స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ మరియు ఇతర శాఖల సిబ్బంది స్కిల్ సెన్సస్ సెర్వే లో పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమం ద్వారా జిల్లాలోని యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలను మెరుగుపరచటానికి వీలవుతుందన్నారు. ఆధార్ ఆధారిత ఓటిపి మరియు బయోమెట్రిక్ ద్వారా యానిమరేటర్లు వివరాలను సేకరిస్తారని, ఓటీపీని బహిర్గతం చేసే విషయంలో ప్రజలు ఎలాంటి అపోహల గురి కావద్దని సూచించారు. స్కిల్ సెన్సెస్ కోసం ఏపీ నైపుణ్య అభివృద్ధి సంస్థ ప్రత్యేకంగా రూపొందించిన నైపుణ్య యాప్ ద్వారా అభ్యర్థుల వివరాలు నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఒక్కో అభ్యర్థికి 70 నుంచి 80 ప్రశ్నలు నమోదు చేయాల్సి రావటంతో పది నిమిషాల వరకు సమయం పడుతుందని, ప్రజలు విద్యార్హత సర్టిఫికెట్లు ఇతర అవసరమైన సమాచారాన్ని ముందుగా సిద్ధం చేసుకుని ఉంటే సర్వే త్వరగా పూర్తి చేసే వీలు కలుగుతుందన్నారు. చిత్తూరు జిల్లాలోని ప్రజలు, ప్రజాప్రతినిధులు, ప్రతి ఒక్కరూ సచివాలయ సిబ్బందికి సహకరించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో జెడ్పి సిఈఓ రవికుమార్ నాయుడు, జిల్లా ఉపాధి కల్పనాదికారి పద్మజ, ఏ పి ఎస్ ఎస్ డి సి సీనియర్ మేనేజర్ యన్.శ్యామ్ మోహన్, డిఎస్డిఓ గుణశేఖర్, స్కిల్ సెన్సెస్ మాస్టర్ ట్రైనర్ నాగభూషణం, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ప్రత్యేక సంక్షిప్త సవరణ - 2025 . . ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల

**జిల్లాలో ఓటర్ల సంఖ్య 15,66,502 . . పురుష ఓటర్లు 7,71,264, స్త్రీ ఓటర్లు 7,95,165 మరియు హిజ్రాలు 73**

**అక్టోబర్ 29 నుండి నవంబర్ 28 వరకు క్లెయిమ్స్ అభ్య%శీ%తరాల స్వీకరణకు గడువు**

**నవంబర్ 9, 10, 23 మరియు 24 తేదీలలో ఓటర్ల నమోదుకు ప్రత్యేక క్యాంపెయిన్**

**2025 జనవరి 06 న తుది ఓటర్ల జాబితా విడుదల : జిల్లా రెవెన్యూ అధికారి**

చిత్తూరు, అక్టోబర్ 29: జిల్లాకు సంబంధించి 2025 %-% ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల చేయడం జరిగిందని, ముసాయిదా జాబితా ఏ ఆర్ ఓ లు, పోలింగ్ కేంద్రాలు, బి ఎల్ ఓ ల వద్ద అందుబాటులో ఉంటాయని జిల్లా రెవెన్యూ అధికారి బి. పుల్లయ్య పేర్కొన్నారు. మంగళవారం జిల్లా సచివాలయం లోని డి ఆర్ ఓ సమావేశ మందిరం లో ప్రత్యేక సంక్షిప్త సవరణ - 2025 . . ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల పై డి ఆర్ ఓ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం అనంతరం పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డి ఆర్ ఓ మాట్లాడుతూ ప్రత్యేక సంక్షిప్త సవరణ - 2025 లో భాగంగా ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల చేయడం జరగిందని, అక్టోబర్ 29 నుండి నవంబర్ 28 వ తేది వరకు క్లెయిమ్ లు, అభ్యంతరాల స్వీకరణ ఉంటుందని తెలిపారు. నవంబర్ 11, 10, 23 మరియు 24 వ తేదీలలో ఓటర్ల నమోదు, అభ్యంతరాల స్వీకరణకు సంబంధించి ప్రత్యేక క్యాంపెయిన్ నిర్వహించడం జరుగుతుందన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరినీ ఓటరు గా నమోదు చేయడానికి కళాశాలలు, గ్రామ, మండల స్థాయిలో స్వీప్ యాక్టివిటీ నిర్వహించడం జరుగుతుందన్నారు.



డిసెంబర్ 12 లోపు క్లెయిములు, అభ్యంతరాలను పరిష్కరించడం జరుగుతుందన్నారు. 2025 జనవరి 06 న తుది ఓటర్ల జాబితా విడుదల చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో 7 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో 1,269 పోలింగ్ లొకేషన్ లలో 1,776 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయన్నారు. పురుష ఓటర్లు 7,71,264, స్త్రీ ఓటర్లు 7,95,165 మరియు హిజ్రాలు 73 మొత్తం 15,66,502 ఓటర్లు ఉన్నారన్నారు. సర్వీస్ ఓటర్లకు సంబంధించి 3,214 మంది పురుషులు, 92 మంది స్త్రీలు మొత్తం 3,306 మంది ఉన్నారని, విభిన్న ప్రతిభావంతులు23,503, 18-19 సం. ల మధ్య 19,544 మంది ఓటర్లు ఉన్నారన్నారు.

ఈ సమావేశంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు- ఆమ్ ఆద్మీ పార్టీ - బాలసుబ్రమణ్యం, బహుజన్ సమాజ పార్టీ- భాస్కర్, బిజెపి- అట్లూరి శ్రీనివాసులు టిడిపి వి సురేంద్ర కుమార్ ,సిపిఐ(ఎం)- గంగరాజు ,ఇండియన్ నేషనల్ కాంగ్రెస్- పరదేశి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు

# ఉల్లాస్ ప్రోగ్రామ్ ను విజయవంతం చేయండి: జెడ్ పి సి ఈ ఓ





చిత్తూరు, అక్టోబర్ 29: 2024 నవంబరు 2వ తేది నుండి అమలు చేయబడు "సమాజంలో అందరికి జీవితకాల అభ్యసన అవగాహన" కార్యక్రమాన్ని పటిష్టంగా నిర్వహించుట లో భాగంగా జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశాల మేరకు ఎం.పి.డి.ఓ.లు మరియు సెర్ప్ ఎ.పి.ఎంలకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని జెడ్ పి సి ఈ ఓ రవికుమార్ నాయుడు పేర్కొన్నారు. మంగళవారం డిఆర్డిఏ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి ఉల్లాస్ ప్రోగ్రామ్ శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జెడ్పి సిఈఓ పాటు వయోజన విద్య ఏడి నాగేశ్వర రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జెడ్ పి సి ఈ ఓ మాట్లాడుతూ ఉల్లాస్ ప్రోగ్రాం యొక్క ప్రధాన ఐదు రకాల లక్ష్యాలలో భాగంగా క్రిటికల్ లైఫ్ స్కిల్ అంశం కింద ఎస్.హెచ్.జి గ్రూపు సభ్యులు, పాఠశాల, అంగన్వాడి కుక్ లు, ఆయాలు, సహాయకులు, వాచ్ మెన్ వగైరా వర్గాల నందు గుర్తించిన చదువురాని నిరక్ష్యరాస్యులకు ఆర్థిక డిజిటల్ మరియు క్రియాత్మక అక్ష్యరాస్యత పై అవగాహన కల్పించుటకు మూడు సంవత్సరాల కాలం పాటు ఉల్లాస్ అక్ష్యరాస్యత కార్యక్రమము అమలు పరుచుటకు విధివిధానలు రూపొందించి క్రొత్త అక్షరాస్యత పథకాన్ని భారత ప్రభుత్వము మంజూరు చేసిందని పేర్కొన్నారు. ఇందులో భాగంగా ఉల్లాస్ అక్షరాస్యత కార్యక్రమాన్ని వయోజన విద్యాశాఖ, డి.ఆర్.డి.ఎ సమన్వయం తో జిల్లా కలెక్టరు ఆధ్యక్షులుగా ఉల్లాస్ జిల్లా కమిటీ ద్వారా 2024-25 సంఎలో 6 నెలల పాటు అక్షరాస్యత తరగతులను గుర్తించిన వాలాంటీర్ టీచర్లు, మరియు క్లస్టర్ కో ఆర్థినేటర్ల భాగస్వామ్యంతో నిర్వహించి జిల్లాకు కేటాయించిన 9,078 మంది నిరక్ష్యరాసులకు ఆర్థిక, డిజిటల్, క్రియాత్మక అక్షరాస్యత కార్యక్రమాలు నిర్వహించి 100 శాతం అక్షరాస్యత సాధనకు కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈ శిక్షణలో భాగంగా శిక్షణకు హాజరైన ఎం.పి.డి.ఓలు మరియు ఎ.పి.ఎంలకు మోడల్ విజన్ పై బోధన తరగతులు నిర్వహించబడినదని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎపిడి రవి, ఎ.పి.ఎం. జ్యోతి, వయోజన విద్యా శాఖ సిబ్బంది, తదితరులు పాల్గోన్నారు.

# ప్రజల పైకి వస్తున్న కరెంటు భూతాన్ని తరమండి

**టూ ఆఫ్ చార్జీ పేరుతో రాష్ట ప్రభుత్వం పెంచనున్న కరెంట్ చార్జీలను ఉపసంహరించుకోవాలి**

**సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ నాగరాజు డిమాండ్**

**ట్రూ ఆఫ్ చార్జీల పేరుతో రాష్ట ప్రభుత్వం విద్యుత్ చార్జీలు**





పెంచడానికి వ్యతిరేకంగా మంగళవారం గాంధీ రోడ్ లోని విద్యుత్ డివిజనల్ కార్యాలయం ముందు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నగర కార్యదర్శి గోపీనాథ్ ఆధ్వర్యంలో సిపిఐ నాయకులు ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి ఎస్ .నాగరాజు మాట్లాడుతూ ఇప్పటికే అనేక పన్నుల రూపంతో సామాన్య ,మధ్యతరగతి ప్రజలు అతలాకుతలానికి ఇబ్బందులు గురి అవుతున్న తరుణంలో ట్రూ ఆఫ్ చార్జీల పేరుతో విద్యుత్ చార్జీలను పెంచడం దుర్మార్గమని తీవ్రంగా విమర్శించారు, రోజు రోజుకు నిత్యవసర వస్తువుల ధరలు ఒకపక్క పెరుగుతున్న సామాన్య మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని ప్రజలు వాడుకున్న విద్యుత్ యూనిట్లకు కు వినియోగదారులు డబ్బులు చెల్లిస్తున్న ఎప్పుడు ఉపయోగించిన విద్యుత్కు సర్దుబాటు చార్జీల పేరుతో కరెంట్ చార్జీలు చెల్లించమనడం ఎంతవరకు సమంజసమని సూటిగా ప్రశ్నించారు ,తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాకముందు కరెంట్ చార్జీలో పెంచబోము ట్రూ ఆఫ్ చార్జీలను రద్దు చేస్తాం సామాన్య మధ్యతరగతి ప్రజల పైన విద్యుత్ భారాన్ని మోపమని చెప్పిన తెలుగుదేశం ప్రభుత్వం అధికారులకు వచ్చిన వెంటనే కరెంట్ చార్జీలు పెంచడం న్యాయమా ?ధర్మమా? అని ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు ? గతంలో కరెంట్ విద్యుత్ ఛార్జింగ్ పెంచడంతో పెద్ద ఎత్తున ఉద్యమం జరిగిందని అలాంటి ఉద్యమాలు రాకుండా ప్రభుత్వం జాగ్రత్త వహించి ట్రూ అప్ చార్జీలను రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం పెంచుతున్న కరెంట్ చార్జీలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రజలను సమీకరించి వామపక్షాల ఆధ్వర్యంలో ఉద్యమం చేపడుతామని హెచ్చరించారు ఈరోజు జరిగిన ధర్నా కార్యక్రమంలో వినూత్నంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజలపై వదిలిన కరెంటు భూతాన్ని తరిమేయండి అనే నినాదంతో ముఖానికి భూతాల బొమ్మ మాస్క్ ధరించి కరెంటు భూతాన్ని తరిమేయండి కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు ఈ ధర్నా కార్యక్రమంలో సిపిఐ నాయకులు గోపీనాథ్ , మణి ,ఆరుముఖం రెడ్డి ,దాసరి చంద్ర ,విజయ గౌరీ ,రమాదేవి ,కోమల ,కవిత ,లతా రెడ్డి, మునిరత్నం నాయుడు, దామోదరం,ప్రియా ,రఘు ,చంద్రయ్య , గజేంద్ర బాబు,రమేష్ బాబు, చాంద్ బాషా తదితరులు పాల్గొన్నారు

## చిత్తూరు జిల్లా నూతన డి ఆర్ ఓ గా పదవీ భాద్యతలు స్వీకరించిన కె. మోహన్ కుమార్



చిత్తూరు, అక్టోబర్ 29: ఇటీవల రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు చిత్తూరు జిల్లాకు జిల్లా రెవెన్యూ అధికారిగా కేటాయించబడిన కె. మోహన్ కుమార్ మంగళవారం మధ్యాహ్నం జిల్లా సచివాలయంలోని డి ఆర్ ఓ ఛాంబర్ నందు పదవీ భాద్యతలు స్వీకరించారు. జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ను జిల్లా సచివాలయంలోని కలెక్టర్ ఛాంబర్ నందు మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందజేశారు. పదవీ స్వీకరణ అనంతరం పదవీ బాధ్యతలు స్వీకరణ సందర్భంగా కాణిపాకం దేవస్థానం వేద పండితులు వేద ఆశీర్వాదం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ ఏ ఓ కులశేఖర్, వివిధ సెక్షన్ ల సూపరింటెండెంట్ లు, సిబ్బంది డి ఆర్ ఓ ను మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు.

## నగరపాలక సంస్థలో ఘనంగా ఆయుధపూజ

తిరుపతి: తిరుపతి నగరపాలక సంస్థలో మంగళవారం సాయంత్రం ఆయుధపూజ ఘనంగా జరిగింది. ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ ఎన్.మౌర్య పాల్గొని అమ్మవారికి, నగరపాలక సంస్థ వాహనాలకు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నగరపాలక సంస్థలో పనిచేస్తున్న అధికారులు, సిబ్బంది అందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. అందరూ వాహనాలను జాగ్రత్తగా నడపాలని, అందరూ ఆయురారోగ్యాలు కలిగి ఉండాలని అన్నారు. ఈ ఆయుధపూజ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ ఆఫీసర్లు సేతుమాధవ్, రవి, మేనేజర్ హసీమ్, డి.ఈ.లు, తదితరులు ఉన్నారు.

## దీపావళి పర్వదినం సందర్భంగా ఓ.పి మరియు ఓ.టి. లకు సెలవు

శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) కు దీపావళి పండుగ సందర్భంగా 31.10.2024వతేది (గురువారం) రోజున ఓ.పి. మరియు ఓ.టి.లకు సెలవు దినంగా ప్రకటించినారు. స్విమ్స్ అత్యవసర విభాగవు (క్యాజువాలిటీ) సేవలు యదాతథంగా కొనసాగుతాయని స్విమ్స్ సంచాలకులు మరియు ఉపకులపతి డా? ఆర్.వి. కుమార్ గారు ఒక ప్రకటనలో తెలియచేశారు. ప్రజలకు, పేషంట్లకు తెలియచేయడం కోసం పత్రికల వారు తమ యొక్క ప్రధాన సంచికల యందు ప్రచురించవలసిందిగా కోరుచున్నాము.

## మదనపల్లి రైతు బజార్లో రైతులకు ఉచితంగా 22 స్టాల్స్ ఏర్పాటు....

**మార్కెటింగ్ శాఖ ఏడి త్యాగరాజు**



29.మనం..న్యూస్: మదనపల్లి, అక్టోబర్ 29: మదనపల్లి రైతు బజార్లో రైతులకు ఉచితంగా 22 స్టాల్స్ ఏర్పాటు చేసినట్లుగా మార్కెటింగ్ శాఖ ఏడి త్యాగరాజు ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం ఉదయం 11 గంటలకు రైతు బజార్ మదనపల్లి నందు లాటరీ సిస్టం ద్వారా రైతులకు మరియు ఇతర వ్యక్తులకు స్టాళ్ల కేటాయింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతులకు ఉచితంగా 22 స్టాల్స్ ఏర్పాటు చేయడం జరిగిందని త్యాగరాజు పేర్కొన్నారు. నిబంధనల ప్రకారం అద్దె ప్రాతిపదికన మరో 8 స్టాల్స్ కేటాయింపులో భాగంగా 12 మంది 30 వేల రూపాయల డీడీలు మార్కెటింగ్ శాఖ వారికి సమర్పించిన నేపథ్యంలో లాటరీ పద్ధతి ద్వారా ఎనిమిది మందికి స్టాల్స్ కేటాయించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. స్టాల్స్ కేటాయింపు పొందిన రైతులు మరియు ఇతర వ్యక్తులు ఆనందాన్ని వ్యక్తం చేశారని ఆయన ఆ ప్రకటనలో తెలిపారు.

## రైతుల సమస్యలు రీ సర్వే సమస్యలను ఉద్దేశించి రైతులకుఅవగాహన బంగారుపాళ్యం




తవణంపల్లి అక్టోబర్ 29. మనం న్యూస్: చిత్తూరు జిల్లాపూతలపట్టు నియోజకవర్గం తవణంపల్లి మండలం ఈచినేరి రాములవారి గుడి ఆవరణంలో మండల తహసిల్దార్ సుధాకర్ ఆధ్వర్యంలో రైతుల సమస్యలు పరిష్కారమే గ్రామ సభ ఉద్దేశ్యమని భూముల రీ సర్వే లో ఎదుర్కొన్న సమస్యలను తప్పులను సరిదిద్దడం కోసమే రెవెన్యూ గ్రామసభ నిర్వహించడం జరిగిందని మండల రీ సర్వే డిటి వెంకటరమణ తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం డిటి వెంకటరమణ మాట్లాడుతూ ప్రతి రైతు భూ సమస్యలు పరిష్కరించడమే గ్రామసభ ఉదేశమని రైతులు ఎవరు ఆందోళన చెందడం అవసరం లేదని అందరి సమస్యలను విచారణ చేసి పరిష్కరిస్తామనితెలియ జేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ వెంకటరమణ మండల సర్వే మురళీకృష్ణ వీఆర్వో వెంకటముని గ్రామ సర్వేలు షణ్ముగం బాబు ప్రశాంత్ బాలాజీ పయని శ్రావణ్ తేజశ్రీ శైలజ భార్గవి వీఆర్ఏ రెడ్డప్ప గ్రామ సర్పంచి రైతులు పాల్గొన్నారు

## మండలంలో బిజెపి, జనసేన నాయకులు 65 అంగన్వాడీ కేంద్రాలకు వాటర్ క్యాన్లు గ్లాసులు వితరణ



వరదయ్యపాలెం, అక్టోబర్ 29, మనం న్యూస్, అంగన్వాడీ కార్యకర్తల అభ్యర్థన మేరకు చిన్నపిల్లలు ఆడుకుంటూ తెలియనితనంగా మట్టి చేతులతో బిందెలో ఉన్న త్రాగు నీళ్లను కలుషితం చేయుచున్నారు. మాకు కొళాయి కలిగిన వాటర్ క్యాన్లు ఇప్పించమని తెలిపారు.వారి అభ్యర్ధన మేరకు ఈ కార్యక్రమాన్ని మొదలు పెట్టినబిజెపి నాయకులు జిల్లా కార్యవర్గ సభ్యులు కేబీజీ ప్యాలెస్ అధినేత కె.బి గురుదేవ్ గారు , శరవణ స్వీట్స్ అండ్ బేకరీ అధినేత ఆర్ మురళి గారు దాతల సహాయం.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వేలూరు పురుషోత్తం, జిల్లా యువ మోర్చా కార్యదర్శి కే ఢిల్లీ ప్రకాష్ , జనసేన జిల్లా కార్యదర్శి తడ శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు బి ప్రసాద్ బి సుబ్రహ్మణ్యం, మండల ప్రధాన కార్యదర్శి వి సూర్యనారాయణ, మండల ఎస్సీ మోక్ష అధ్యక్షుడు బి. యేసు, నాయకులు కే అజయ్ కుమార్, వి పురుషోత్తం, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైయస్సార్సీ పార్టీకి జడ్పిటిసి రాజీనామా చేయాలి

### వైఎస్ఆర్సిపి ఐరాల మండలం కార్యకర్తలు

ఐరాల అక్టోబర్ 29 మనం న్యూస్.జడ్పిటిసి సుచిత్ర కన్య నాయుడు వైయస్సార్సిపి పార్టీలో గెలిచి పార్టీలో కొనసాగుతూ పార్టీకి రాజీనామా చేయకుండా టీడీపీ సభ్యత్వం తీసుకుని నీ గెలుపుకు కృషి చేసిన నాయకులకి కార్యకర్తలకి తెలియపరచకుండా అధిష్టానానికి తెలియపరచకుండా శాశ్వత సభ్యత్వం తీసుకోవాలనుకుంటే వైఎస్ఆర్సిపి పార్టీకి జెడ్పిటిసి పదవికి రాజీనామా చేసి నువ్వు ఏ పార్టీలన్నా చేరొచ్చు ఏ పార్టీ రూలింగ్ వస్తే ఆ పార్టీ నా పార్టీ అని చెప్పుకు తిరిగే నీకు రాజకీయాల్లో కొనసాగి నైతిక అర్హత లేదు .జడ్పిటిసి పదవికి ఈ రోజే తక్షణమే రాజీనామా చేయవలసినదిగా కోరుకుంటున్నాము. అప్పటి ఎమ్మెల్యే ద్వారా జడ్పిటిసి టికెట్లు తెచ్చుకుని. నిన్ను గెలిపించితిమి. నువ్వు స్థానికరాలు కాకపోయినా నిన్ను 30 వేల ఓట్ల మెజార్టీతో గెలిపించితిమి ఆ విశ్వాసము కూడా లేకుండా ఈరోజు టిడిపి పార్టీ సభ్యత్వం తీసుకున్నావు నీకు ఏమటుకు రాజకీయ పరిజ్ఞానం ఉంటే తక్షణమే వైయస్సార్ పార్టీకి జడ్పిటిసి పదవికి రాజీనామా చేయి.

## ఎస్సీ ఎస్టీ సమస్యల పరిష్కారాన్ని కృషి లితహసిల్దార్ బెన్ను రాజు



సోమల అక్టోబర్ 29 మనం న్యూస్: ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మోనిటరీ కమిటీ సమావేశం సోమలలో మంగళ వారం జరిగింది. తహసిల్దార్ బెన్నురాజు అధ్యక్షుడు గా నిర్వహించిన సమావేశానికి ఎంపీపీ ముఖ్య అతిధి గా హాజరయ్యారు. సమావేశంలో ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు మంద రామనాథం దళితవాడలకు స్మశాన వాటికలు అంబేద్కర్ భవనము చిన్న చిన్న భూ సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. మాలో అంబేద్కర్ విగ్రహ నిర్మాణానికి స్థలం కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమం లో విజిలెన్స్ మోనిటరీ కమిటీ సభ్యులు పల్లిపాగు ప్రకాష్, సగినాల మొగిలి ఈశ్వరయ్య, ప్రభు కుమార్ ఇరికిపెంట రెడ్డప్ప వడ్డీ పల్లి వెంకటరామయ్య మండల అధికారులు పాల్గొన్నారు.

## కంగుంది లో ,రోడ్లు కు ఇరువైపులా పీచు మొక్కలు మరియు డ్రైనేజీలు పూడిక తీసి వేత





కుప్పం అక్టోబర్ 29 మనం న్యూస్: కుప్పంమండలం కంగుంది పంచాయతీ సంబంధించి సర్పంచ్ సంపూర్ణ దనశేఖర్ మరియునూతనంగా చార్జ్ తీసుకొన్న పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు ఆధ్వర్యంలో పంచాయతీపర్యటన సందర్భంలో రోడ్డుకు ఇరువైపులా ఉన్న పీచు ముక్కలను,డ్రైనేజీ కాలువలు దుర్భంధం రావడంతో బిసి కాలనీ, రాజులు వీది,దిగువ వీది లో రోడ్డుకి ఇరువైపులా ఉన్న పీచు మొక్కలు, డ్రైనేజికాలువలను పీచికారి చేపించారుగ్రామస్తులు పంచాయతీ సర్పంచ్ సంపూర్ణ ధన శేఖర్,మరియు కార్యదర్శి శ్రీనివాసులు కు ధన్యవాదాలు తెలిపారు.

## ఉచిత గ్యాస్ ను సద్వినియోగం చేసుకోండి

### తాశీల్దార్ జనార్ధన్ రాజు



చిన్నగొట్టిగల్లు అక్టోబర్ 29 మనం న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అమలు చేస్తున్న ఉచిత గ్యాస్ సిలిండర్లను సద్వినియోగం చేసుకోవాలని చిన్నగొట్టిగల్లు మండల తహసిల్దార్ జనార్ధన్ రాజు అన్నారు. మంగళవారం స్థానిక విలేఖర్ల సమావేశంలో తాహాసిల్దార్ జనార్ధన్ రాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దీపావళి పండగ కానుక సందర్భంగా ఉచిత గ్యాస్ దీపం పథకం కింద అమలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. అర్హులైన లబ్ధిదారులు ఆధార్ కార్డు, తెలుపు రేషన్ కార్డ్, అనుసంధానంతో చేయబడిన బ్యాంక్ ఖాతా నెంబర్ మరియు గ్యాస్ నంబర్ బుక్ వివరాలు కలిగిన దీపం పథకం కింద ఉన్న లబ్ధిదారులు అర్హులన్నారు. అర్హులైన వారి జాబితాల వివరాలు సంబంధించిన గ్యాస్ ఏజెన్సీల వద్ద పొందుపరిచారని అన్నారు. అక్టోబర్ 31వ తేదీన గ్యాస్ ను డెలివరీ చేసుకుంటున్న లబ్ధిదారులుకు 48 గంటల లోపు ప్రభుత్వం అందించే సబ్సిడీని ఆయా లబ్ధిదారుల ఖాతాలకు ప్రభుత్వం జమ చేస్తుందని అన్నారు. దీపం పథకం కింద ఉన్న లబ్దిదారులే ప్రభుత్వం అందించే ఉచిత గ్యాస్ సిలిండర్లకు అర్హులని అన్నారు. ప్రభుత్వం అందించే ఉచిత గ్యాస్ 1ఏప్రిల్ నుండి జూలై వరకు,2 ఆగస్టు నుండి నవంబర్ వరకు 3డిసెంబర్ నుండి మార్చి వరకు ఏడాదిలో మూడు దఫాలుగా ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. అర్హులైన వారికి ఏదైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే ఆయా సచివాలయాలలో నమోదు చేసుకోవాలని కోరారు.

## చెత్త సేకరణకు డస్ట్ బిన్లను వాడండి

## ఎంపీడీవో గిడ్డయ్య

### పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలంటూ ఆదేశాలు



చిన్నగొట్టిగల్లు అక్టోబర్ 29 మనం న్యూస్: తడి పొడి చెత్త సేకరణకు డస్ట్ బిన్లను తప్పనిసరిగా వాడాలని ఎంపీడీవో గిడ్డయ్య అన్నారు. మంగళవారం ఎంపీడీవో గిడ్డయ్య ఆధ్వర్యంలో డస్ట్ బిన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఈ ఓ పి ఆర్ డి సోమశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఆయా పంచాయతీలో ఉన్న కార్యదర్శులు గ్రీన్ అంబాసిడర్ ల సమన్వయంతో పారిశుద్ధ్య పనులపై దృష్టి సారించాలన్నారు. తాగునీటి ట్యాంకులను బ్లీచింగ్ పౌడర్లతో నెలకు రెండు పర్యాయాలు శుభ్రం చేయాలని కోరారు. క్లోరినేషన్ గల నీటిని ప్రజలకు తాగునీటి సరఫరాగా చేయాలన్నారు. పైపులైన్ల లీకేజీలను అరికడుతూ కాలవుల్లో ఉన్న మురికి నీటి నిల్వలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలన్నారు. తడి పొడి చెత్తను వేరు చేసేలా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. తడి,పొడి చెత్తల సేకరణకు డస్ట్ బిన్లను పంపిణీ చేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు రామ్ మోహన్,గిరిబాబు, రోజరాణి, మండల కోర్డినేటర్ గిరి శైలజ తదితరులు పాల్గొన్నారు.

# ఖో ఖో పోటీలవిజేతలకు రూ.లక్ష ఆర్థిక నజరానా

### చిత్తూరు ఎంపీ దగ్గు మళ్ళ ప్రసాద్ రావు



చిత్తూరు: రాష్ట్రస్థాయి 43 సబ్ జూనియర్స్ ఖో ఖో పోటీల్లో విజేతలకు చిత్తూరు ఎంపీ దగ్గు మళ్ళ ప్రసాద్ రావు లక్ష రూపాయలు ఆర్థిక సాయం అందించి తన ఉదారతను చాటుకున్నారు. చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజవర్గం కాణిపాకం అగరంపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో రాష్ట్రస్థాయి 43వ సబ్ జూనియర్ ఖో ఖో పోటీలు జరిగాయి. ఈ పోటీలు ముగింపు వేడుకలకు చిత్తూరు ఎంపీ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చిత్తూరు పార్లమెంట్ సభ్యులు ఖో ఖో పోటీల్లో విజేతలకు తనవంతుగా ఆర్థిక పరంగా చేయూతనిస్తానని హామీ ఇచ్చారు. ఈ హామీ మేరకు బాలుర విభాగంలో ప్రథమ స్థానం నిలిచిన ప్రకాశం జిల్లా జట్టుకు రూ15000, ద్వితీయ స్థానంలో నిలిచిన కృష్ణా జిల్లా జట్టుకు రూ7500, బాలికల విభాగంలో ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్న తూర్పుగోదావరి జిల్లా జట్టుకు రూ15000, రెండో స్థానంలో నిలిచిన శ్రీకాకుళం జిల్లా జట్టుకు రూ7500 , అలాగే బాలుర విభాగంలో మూడో స్థానంలో నిలిచిన విజయనగరం విశాఖపట్నం జిల్లాల చెందిన జట్టులకు 5000 రూపాయలు చొప్పున, బాలకలవిభాగంలో మూడో స్థానంలో నిలిచిన ప్రకాశం, నెల్లూరు జిల్లా జట్టులకు 5000 రూపాయలు చొప్పున ,ఖో ఖో క్రీడాకారుల శిక్షణ కోసం మరో 40 వేల రూపాయలు అందజేస్తానని ఎంపీ హామీ ఇచ్చారు . విజేతల ఆర్థిక నజరానా కు సంబంధించి నగదును , మంగళవారం చిత్తూరు ఎంపీ కార్యాలయంలో చిత్తూరు జిల్లా , డి ఎస్ డి ఓ బాలాజీ, కోచ్ రాజేష్ లకు ఎంపీ నగదు ను అందజేశారు. ఈ ప్రోత్సాహ నగదును తన రాదే కన్స్ట్రక్షన్స్ ద్వారా అందిస్తున్నానని, అలాగే క్రీడలకు తన వంతు సహాయ సహకారాలు అందజేస్తానని ఎంపీ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు కాజుర్ శీన, సీనియర్ క్రీడాకారులు ,మహేష్ తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్రస్థాయి అండర్- 17 కబడ్డీ పోటీల్లో చిత్తూరు జిల్లా జట్టు ఘన విజయం





చౌడేపల్లి అక్టోబర్ 29 మనం న్యూస్: రాష్ట్రస్థాయి బాలబాలికల అండర్ 17 కబడ్డీ పోటీల్లో చిత్తూరు జిల్లా జట్టు ఘన విజయం సాధించింది అన్నమయ్య జిల్లా రాయచోటి నందు రెండు రోజులుగా అండర్ 17 బాల బాలికల కబడ్డీ పోటీలు రాష్ట్ర స్థాయిలో జరుగుతున్నాయి ఈ పోటీలలో శ్రీకాకుళం జట్టును ఓడించి చిత్తూరు జిల్లా బాలికల కబడ్డీ టీం ప్రథమ స్థానంలో నిలచింది చిత్తూరు జిల్లా కబడి టీంకు చౌడేపల్లి ఉన్నత పాఠశాలలో ఆతిథ్యం ఇచ్చారు క్యాంపుకు సహకరించిన చౌడేపల్లి మండల టిడిపి అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి గ కేసి నవీన్ బాబు క్యాంపుకు సహకరించారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగరాజు రెడ్డి అన్నారు కబడ్డీ క్రీడలో బాలికలు రాణించడానికి మన పాఠశాల పి ఈ టి రాజేంద్ర కృషి ప్రశంసనీయమన్నారు రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో చిత్తూరు జిల్లా జట్టు విజయం సాధించినందుకు స్థానికులు ఉపాధ్యాయులు జట్టును అభినందించారు.

# కన్నవారి కలలను సాకారం చేయాలి

### సుమన్ టీవీ అన్నమయ్య ద
### డిస్టిక్ ఫ్రాంచైజర్ కొక్కంటి ఈశ్వర్






కురబలకోట, అక్టోబర్ 29, మనం న్యూస్: కన్నవారి కలలను విద్యార్థులు సాకారం చేయాలని సుమన్ టీవీ అన్నమయ్య డిస్టిక్ ఛానల్ ఫ్రాంచేజర్ కొక్కంటి ఈశ్వర్ కోరారు. మంగళవారం మదనపల్లె సమీపంలోని మిట్స్ కళాశాలలో విద్యార్థులు, తల్లిదండ్రుల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కొక్కంటి ఈశ్వర్ మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తు వారి అభ్యున్నతి కోసం ఎన్నో కష్టనష్టాలను వ్యయ ప్రయాసలను ఆనందంగా భరిస్తారన్నారు. విద్యార్థులు ఎడ్యుకేషన్ పై ఆసక్తితో చదవాలన్నారు. దేశ భవిష్యత్ యువత చేతిలోనే ఉందని, ప్రతి ఒక్కరు తాము అనుకున్న లక్ష్యాలను సాధించాలని ఆయన అన్నారు. విద్యార్థులకు క్రమశిక్షణ అవసరమని, దానికి కృషి పట్టు దల, సమయపాలన అవసరమని, ఇవి ఉంటె ఏ రంగంలో నైనా ఎలాంటి లక్ష్యాన్ని అయినా చేరుకోవచ్చున్నారు. ఇంజినీరింగ్ విద్యార్థులను వారి విద్యా... కెరీర్ లక్ష్యాలను సాధించేలా ప్రేరేపించే లక్ష్యంతో తల్లిదండ్రులు ప్రోత్సహించాలన్నారు. వ్యక్తిగత వృద్ధి, స్థితిస్థాపకత ఇంజనీరింగ్ యొక్క సవాళ్లను నావిగేట్ చేయడంలో విద్యార్థులు చురుకైన విధానం ను అనుసరించాలని అన్నారు. ప్రతి ఒక్కరికీ తాము అనుకున్న లక్ష్యాలను సాధించాలనే తపన ఉంటుంది కానీ వారిలో కొంత మంది మాత్రమే తాము అనుకున్న లక్ష్యం వైపు నిష్టగా పయనించి విజయం సాధిస్తారన్నారు . కొందరు లక్ష్య సాధనలో ఎదురయ్యే అవరోధాలకు భయపడి కనీసం చేయాల్సిన పని కూడా చేయరని . లక్ష్యం గురించి ఆలోచించేవారు అవరోధాల దాటుకుంటూ, లక్ష్య సాధనకు అనువైన మార్గం గురించి శోధించాలని తల్లిదండ్రుల ప్రోత్సాహం తో విజయం వైపు సాగాలన్నారు. కార్యక్రమం లో కళాశాల విభాగాధిపతి డాక్టర్ గంగాదేవి,అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# యూటీఎఫ్ గంగవరం మండల నూతన కార్యవర్గం ఎన్నిక





పలమనేరు మనం న్యూస్ అక్టోబర్ 29:రాష్ట్రవ్యాప్తంగా యూటీఎఫ్ స్వర్ణోత్సవ సంబరాలు జరుగుతున్న వేళ...గంగవరంలోని యుటిఎఫ్ కార్యాలయం నందు %ఖుఖీ% మండల కౌన్సిల్ సమావేశం జరుపుకోవడం మంచి పరిణామం అని యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జీ.వి.రమణ అన్నారు. మంగళవారం యుటిఎఫ్ కార్యాలయం నందు సీనియర్ ఉపాధ్యాయులైన రెడ్డెమ్మ, అంజప్ప, గురుమూర్తి గార్ల సేవలను గుర్తించి, వారిని సన్మానించడం సంతోషకరమని జిల్లా గౌరవ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి అన్నారు. అనంతరం ఈ సమావేశంలో మండల శాఖ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ ఎన్నికలకు %జూ%. ప్రకాష్ ఎన్నికల అధికారిగా, %ూ%. క్రిష్ణమూర్తి ఎన్నికల పరిశీలకులుగా వ్యవహరించారు.నూతన కమిటీ వివరాలు గౌరవ అధ్యక్షులుగా %ూ%.గుణశేఖర్ రెడ్డి,అధ్యక్షులుగా %ూ%.దయానంద, సహాధ్యక్షులుగా %ూ%.రుక్సానా బేగం, %చీ%.రామ్మోహన్, ప్రధాన కార్యదర్శిగా %జ%.భాస్కరయ్య, కోశాధికారిగా %జు%.మురళీకృష్ణ ఎన్నికయ్యారు.అలాగే మండల కార్యదర్శులుగా %ఖ%. ఆనందాచారి, %ఖ% షణ్ముగం శెట్టి, %ఖ%.కోదండరామిరెడ్డి, %=%.శారద, %దీ%. హరి ప్రసాద్, %జు%.శ్రీనివాసులు, %ు%. చెన్న కేశవులు, %ూ%. అమీర్ వల్లి ఎన్నికయ్యారు.అదేవిధంగా జిల్లా కౌన్సిలర్లుగా %ూ%.దయానంద, %జ%.భాస్కరయ్య, %ూ%.రాజేష్ రెడ్డి, %ూ.జ%.బాబు,%ఖ%. హరినాథ రెడ్డి, %ఖ%.గీత, %ూ% గురునాధం, %ఖ%. మునిరాజా ఎన్నికైనారు. ఆడిట్ కమిటీ కన్వీనర్ గా %చీ%. హరినారాయణ,%జూ% సబ్ కమిటీ కన్వీనర్ గా %+%. హరీష్ కుమార్,మహిళా కమిటీ కన్వీనర్ గా %ఖ%. లోకేశ్వరి,అకడమిక్ సెల్ కమిటీ కన్వీనర్ గా %ఎ% యుగంధర్ ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి, ప్రభుత్వ విద్యా రంగ అభివృద్ధికి, అవినీతికి వ్యతిరేకంగా రాజీలేని పోరాటం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బాబు, ప్రసన్న కుమార్, పలమనేరు డివిజన్ పరిధిలోని వివిధ మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఫోటోలు ఉన్నది వాడుకోగలరు.

## బాలలు సైబర్ నేరాల పట్ల అవగాహన పొంది సోషల్ మీడియాకు దూరంగా ఉండాలి.

### కేసలి అప్పారావు




ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం లో బాలలు అందరూ సోషల్ మీడియా కు మరియు సెల్ ఫోన్లకు దూరంగా ఉండాలని సైబర్ నేరాల పట్ల అవగాహన పొంది ఉండాలనీ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ చైర్మన్ కేసలి అప్పారావు మరియు సభ్యులు జంగం రాజేంద్ర ప్రసాద్ తెలిపారు . ఈ రోజు తిరుపతి లో భీమాస్ ప్యారడైజ్ హోటల్లో పిల్లలపై ఆన్లైన్ సెక్సువల్ దోపిడీ మరియు సైబర్ నేరాలు అనే అంశంపై చిల్డ్రన్ ఆఫ్ ఇండియా ఫౌండేషన్ వారు రాష్ట్ర బాలలహక్కుల కమిషన్ వారి సమన్వయంతో ఒక సదస్సు నిర్వహించారు.సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలనీ సైబర్ నేరస్తులు నూతన సాంకేతిక పరిజ్ఞానంతో బాలలు పై అనేక అసాంఘిక కార్యకలాపాలు కు పాల్పడుతున్న తరుణంలో వాటి గురించి ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని అప్పారావు తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఇటువంటి దురదృష్టకరమైన సంఘటనలుపై ఉక్కు పాదం మోపుతుందని ప్రతి జిల్లాలో ఒక ప్రత్యేక సైబర్ క్రైమ్ పోలీసు స్టేషన్ ను ఏర్పాటుకు నిర్ణయం తీసుకోవడం శుభపరిణామం అని తెలిపారు.

ఇటీవల కాలంలో కొంతమంది బాలలు ఆన్లైన్ మోసాలు, డ్రగ్స్ రాకెట్ లో ఇరుక్కొని వాటిని సరఫరా చేస్తూ చెడు స్నేహాలు కు, దురలవాట్లుకు బానిసై తమ బంగారు భవిష్యత్తు ను నాశనం చేసుకుంటున్నారని మరియు అసాంఘిక కార్యకలాపాలు సాగిస్తున్నారని తెలిపారు.

ఈ రోజు జరిగిన కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ ప్రతి రోజు ఎదో ఒక చోట బాలలు పై అఘాయిత్యాలు, ఫొటోలు మార్ఫింగ్ చేసి భయపెట్టి బెదిరింపులుకు పాల్పడుతున్నాడని తెలిపారు. వీటిని పూర్తి స్థాయిలో నిర్మూలించడానికి చేపట్టవలసిన కార్యక్రమాలు గురుంచి అందరూ చర్చించి ఒక నివేదికను రూపొందించారు . ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యులు జంగం రాజేంద్ర ప్రసాద్ ,

సీఐఎఫ్ సీనియర్ ప్రోగ్రామ్ ఆఫీసర్ సుబ్రతకుమార్ పాండా, గౌరీ మేనేజర్ సీఐఎఫ్

కొండప్ప కో ఆర్డినేటర్ సీఐఎఫ్

యూత్ అంబాసిడర్ దేదీప్య ,

రాయలసీమ ప్రాంతానికి మరియు నెల్లూరు జిల్లా కు సంబంధించిన జిల్లా బాలల సంక్షేమ సమితి అధ్యక్షులు ,మిషన్ వాత్సల్య అధికారులు, మత పెద్దలు, యూత్ అంబాసదర్ లు, మరియు తిరుపతి జిల్లాకు చెందిన సైబర్ నేరాల పర్యవేక్షణ చేస్తున్న పోలీసు సిబ్బంది ,స్థానిక స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులు, పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి





బుచ్చినాయుడు కండ్రిగ, అక్టోబర్ 29,మనం న్యూస్.ఇంకో 15 నిమిషాల్లో నీ ముందుంటా..నువ్వేం కంగారు పడకు. బాబు తిన్నాడా..! నువ్వు భోజనం చేసి పడుకో అని వస్తున్నా అని ఫోన్ లో చెప్పిన భర్త తెల్లారే సరికి శవమై కనిపించాడు. కట్టుకున్న భార్యకు పుట్టెడు దు:ఖాన్ని మిగిల్చాడు. ద్విచక్ర వాహనం అదుపుతప్పి బోల్తాపడి దుర్మరణం పాలయ్యాడు. ఈ విషాదకర ఘటన తిరుపతి జిల్లా తొట్టంబేడు మండలం రామానాయుడు ఎస్టీ కాలనీ సమీపంలో సోమవారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. బుచ్చినాయుడుకండ్రిగ మండలం జోగికండ్రిగకు చెందిన కొప్పల ధర్మయ్య కుమారుడు కొప్పల నారాయణ(25) డిగ్రీ వరకు చదివి రౌతు సూరమాల సమీపంలోని ఓ ప్రైవేట్ పరిశ్రమలో ఉద్యోగిగా పనిచేస్తున్నాడు. నారాయణకు పెళ్ళకూరు మండలం నెలబల్లి దళిత వాడకు చెందిన సమీరాతో ఏడాదిన్నర కిందట వివాహమైంది. వీరికి ఏడాది వయసున్న కుమారుడు ఉన్నాడు. ఈ క్రమంలో భార్య సమీరా కొడుకుతో కలిసి పుట్టింటికి వెళ్ళింది. ఆమెను చూసేందుకు నారాయణ రెండు రోజుల కిందట నెలబల్లి వెళ్లాడు. ఈ నేపథ్యంలో సోమవారం ఉదయం వ్యక్తిగత పనుల నిమిత్తం ద్విచక్ర వాహనంలో శ్రీకాళహస్తి పట్టణానికి వెళ్ళాడు. తిరిగి వస్తూ తన మేనత్త ఊరైన తాటిపర్తికి చేరుకున్నాడు. రాత్రి పదవుతున్నా నారాయణ ఇంటికి రాకపోవడంతో సమీరా భర్తకు ఫోన్ చేసింది. ఎక్కడున్నావంటూ ఆరా తీయడంతో తాటిపర్తిలో ఉన్నాననీ, మరో 15 నిమిషాల్లో మీ ముందుంటాననీ, కంగారు పడొద్దని నారాయణ సమాధానం ఇచ్చాడు. ఈ క్రమంలో నెలబల్లికి వెళ్తుండగా మార్గ మధ్యలో నాయుడు పేట-మదనపల్లి జాతీయ రహదారికి అతి సమీపంలో రామానాయుడు ఎస్టి కాలనీ వద్ద ద్విచక్ర వాహనం అదుపుతప్పి బండ రాయిని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ నారాయణ అక్కడికక్కడే ప్రాణాలు విడిచాడు. బండరాయిని ఢీకొట్టిన సమయంలో నారాయణ బైక్ తోపాటు ముళ్లపొదల్లో పడిపోవడంతో అటుగా వెళ్లిన వాహనదారులకెవరికి కనిపించని పరిస్థితి. ఇప్పుడే వస్తున్నానన్న భర్త తెల్లారైనా ఇంటికి చేరకపోవడంతో సమీరా తాటిపర్తిలోని తమ బంధువులకు సమాచారం ఇచ్చింది. దీంతో వారు ఆరా తీయగా ముళ్లపొదల్లో విఘత జీవిగా పడి ఉంటాన్ని చూసి నిర్ఘాంతపోయారు. సమాచారం అందుకున్న తొట్టంబేడు పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఈశ్వరయ్య తెలిపారు.

## లైసెన్స్ లేకుండా టపాకాయలు విక్రయిస్తే వ్యక్తి అరెస్ట్.




గుడిపాల. గుడిపాల 29 మనం న్యూస్ మండల పరిధిలో లైసెన్స్ లేకుండా టపాకాయల విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని గుడిపాల ఎస్సై రామ్మోహన్ అన్నారు మంగళవారం మండలంలోని బొమ్మసముద్రం వద్ద దిలీప్ అనే వ్యక్తి ఎలాంటి లైసెన్స్ లేకుండా టపాసులు విక్రయానికి పెట్టడంతో సమాచారం అందుకున్న గుడిపాల ఎస్సై రామ్మోహన్ సిబ్బందితో కలిసి అనుమతి లేకుండా విక్రయిస్తున్న మూడు లక్షల విలువ చేసే టపాకాయలను సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరు దీపావళి పండుగను జాగ్రత్తగాను సుఖ సంతోషాలతో జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు

## విద్యా దీవెన బిల్లులు విడుదల చేయాలని నిరసన




తోట్టంబేడు, అక్టోబర్ 29,మనం న్యూస్.దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న విద్యా దీవెన, వసతి దీవెన బిల్లులను వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక తొట్టంబేడు తహశీల్దార్ కార్యాలయం వద్ద విద్యారంగ సమస్యలపై ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలోమంగళవారం నిరసన కార్యక్రమం జరిగింది. ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్షుడు గురవయ్య మాట్లాడుతూ విద్యా దీవెన, వసతి దీవెన బిల్లులు రూ.3480 కోట్ల మేర పేరుకుపోవడంతో పేద విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని వాపోయారు. తల్లికి వందనం పథకం సొమ్ము ఎప్పుడు అమ్మల ఖాతాల్లో జమవుతాయో తెలియకుందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం విద్యారంగ సమస్యలపై పట్టీపట్టనట్లు వ్యవహరిస్తుందని మండిపడ్డారు. డిగ్రీ విద్యలో మేజర్, మైనర్ విధానాన్ని తొలగించాలని డిమాండ్ చేశారు. ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు పరచాలని కోరారు. యూనివర్సిటీలో ఖాళీగా ఉన్న అధ్యాపకుల పోస్టులు భర్తీ చేయాలని సూచించారు. హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలనీ, మెస్ చార్జీలు నెలకు రూ.3 వేలివ్వాలని కోరారు. జీవో నెం.77 రద్దు పరచి పీజీ విద్యార్థులకు కూడా ఫీజు రియంబర్స్ మెంట్ వర్తింపజేయాలని సూచించారు. మెడికల్ కళాశాలను ప్రైవేటుపరం చేయరాదనీ, సెల్ఫ్ ఫైనాన్స్ విధానాన్ని రద్దు పరచాలని డిమాండ్ చేశారు. డేవిడ్, నాగరాజు, గంగాధర్, శ్యామ్, భువనేష్, సుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తీశ్వర ఆలయ ఈవోగా బాపిరెడ్డి నియామకం



శ్రీకాళహస్తి, అక్టోబర్ 29,మనం న్యూస్: శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయ కార్యనిర్వహణాధికారిగా టి.బాపిరెడ్డిని నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు. శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయ రెగ్యులర్ కార్యనిర్వహణాధికారిగా బాపిరెడ్డి ని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. నెల్లూరు అర్బన్ డెవలప్ మెంటు అథారిటీ వైస్ ఛైర్మన్ గా పని చేసిన ఆయన ముక్కంటి ఆలయ కార్యనిర్వహణాధికారిగా నియమించారు.

## దీపావళి జ్ఞాన జ్యోతి వెలుగులు ప్రతి ఇంట్లో వెలగాలి

### త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం



పలమనేరు మనం న్యూస్ అక్టోబర్ 29: అక్టోబర్ 31న దీపావళి పండుగ ను పురస్కరించుకుని త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక పలమనేరు కమిటీ సభ్యుల వారి ఆధ్వర్యంలో ఈరోజు చిత్తూరు జిల్లా , పలమనేరు మండలం లోని నలగంపల్లి గ్రామం లో లిత్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఇందూ జ్ఞాన వేదిక సభ్యులు దీపావళి గురించి మాట్లాడుతూ గురువు తన జ్ఞానాగ్ని తో శిష్యుల తలలో జ్ఞాన జ్యోతి వెలిగించి యోగ మార్గంలో నడిపిస్తాడు అనుటకు గుర్తుగా దీపావళి రోజున ఇంట్లో దీపాలు వెలిగించాలని అలాగే శరీరం బయట అంతటా విశ్వాన్ని నడిపే పరమాత్మ శక్తి ఉంది అనేందుకు గుర్తింపు గా ఇంటి బయట కూడా దీపావళి రోజు దీపాలు వెలిగించాలని తెలిపారు. మనం నివసించే ఇల్లు ను మానవ శరీరం తో పోలిస్తే , ఇంటి లోపల దీపాలు వెలిగించడం అనేది జ్ఞానాగ్ని కి గుర్తు అని, ఇంటి బయట దీపాలు వెలిగించడం పరమాత్మ శక్తికి సంబంధించిన గుర్తుగా ఉంది అని.ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి. ఇదే దీపాలు వెలిగించే దీపావళి పండుగ లోని నిజమైన రహస్యము, అర్థం తెలుసుకుని ఆచరిస్తే అది జ్ఞాన సాంప్రదాయం గా మారుతుంది అని చెప్పారు.ఈ కార్యక్రమం లో లిత్రైత సిద్ధాంతం ప్రబోధ సేవాసమితి ఇందూజ్ఞాన వేదిక- పలమనేరు కమిటీ అధ్యక్షుడు, సభ్యులు భాస్కర్ , హేమంత్, రాజేంద్ర, జ్యోతి , రెడ్డెమ్మ, వింధ్య, రేఖ కళ్యాణి లు పాల్గొన్నారు.త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవాసమితి వేదిక పలమనేరు కమిటీ అధ్యక్షుడు భాస్కర్

## ఘనంగా గీతేష్ యాదవ్ బర్త్ డే






చంద్రగిరి అక్టోబర్ 29 మనం న్యూస్: చంద్రగిరి మండలం పనపాకం పంచాయతీ అరిగిలవారిపల్లెకు చెందిన పానేటి గీతేష్ యాదవ్ 8 వ పుట్టినరోజు వేడుకలు మంగళవారం సాయంత్రం అరిగిలవారిపల్లె గ్రామంలో ఘనంగా నిర్వహించారు.కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో గీతేష్ యాదవ్ పుట్టినరోజు ను శ్రీకృష్ణ భజన మందిరం వద్ద నిర్వహించారు.మొదట శ్రీకృష్ణ భజన మందిరం లో పూజలు నిర్వహించి అనంతరం గ్రామంలోని యువత పాల్గొని కేక్ ను కట్ చేసి చాక్లెట్లు,కేక్ ,పంపిణీ చేశారు.ఈవేడుకలలో జూ పార్క్ మాజీ డైరెక్టర్ మణి యాదవ్,పానేటి చెంగల్రాయులు, తల్లిదండ్రులు పానేటి శివయ్య,రేణుక. తదితర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే సమక్షంలో టిడిపిలో చేరిన కాంగ్రెస్ మాజీ ఎంపిటిసి వెంకటరమణ



రామసముద్రం అక్టోబర్ 29 మనం న్యూస్: మండలంలోని కెసి పల్లె మాజీ కాంగ్రెస్ ఎంపిటిసి వెంకటరమణ మదనపల్లె నియోజకవర్గం ఎమ్మెల్యే షాజహాన్ బాషా సమక్షంలో తెలుగుదేశం పార్టీ కండువా కప్పుకున్నాడు.ఎమ్మెల్యేతో మాజీ ఎంపిటిసి వెంకటరమణ మాట్లాడుతూ,2009 నుండి 14 వరకు ఎమ్మెల్యే గా వున్నప్పుడు నేను ఎంపిటిసి గా మా కెసి పల్లె పంచాయతీ లో మీ సహకారంతో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని,మల్లీ మా రామసముద్రం మండలం,మా కెసి పల్లె పంచాయతీ మరింత అభివృద్ధి చేసుకునేందుకు మీ సహకారం కావాలని తెలిపారు.స్పందించిన ఎమ్మెల్యే మనకు గెలిచే వరకూనే పార్టీలు, గెలిచిన తర్వాత పార్టీలకు అతీతంగా అభివృద్ధి వైపు వెళ్లాలని తెలిపారు.

## తిరుపతి టిడిపి నేత జె.బి శ్రీనివాస్ ను పరామర్శించిన ఇంచార్జీ మంత్రి అనగాని సత్యప్రసాద్...



జె.బి.శ్రీనివాస్ తండ్రి మన్నెం కోటేశ్వరరావు చిత్రపటానికి పుష్పాలతో నివాళులు అర్పించిన మంత్రి... కార్యక్రమంలో పాల్గొన్న చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బోజ్జల సుధీర్ రెడ్డి, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, టిడిపి తిరుపతి పార్లమెంటు అధ్యక్షుడు నరసింహా యాదవ్,వుకా విజయ్ కుమార్ తదితరులు....

## పరిశుద్ధ్య పనులు చేపిస్తున్న సర్పంచ్ భారతి పద్మనాభరెడ్డి



(మనం న్యూస్ అక్టోబర్ 29): వెదురు కుప్పం మండలం దిగువ పల్లాలు పంచాయతీ ఆలమడుగు దళిత వాడనందు మంగళవారం పరిశుద్ధ్య పనులు చేయిస్తున్న స్థానిక సర్పంచ్ భారతి పద్మనాభ రెడ్డి ఆధ్వర్యంలో ఆలమడుగు దళితవాడ గ్రామం నందు గ్రామ వీధులలో ఉండే చెత్తను తొలగించడం జరిగింది. అదేవిధంగా కొత్త వీధి దీపాలు అలంకరణ చేయడం జరిగింది. ప్రజలకు అంటూ రాగాలు బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకున్నట్లు తెలియజేశారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు ఎదురైన వెంటనే తమ దృష్టికి తెస్తే వేరే అంతా త్వరగా సమస్యలు పరిష్కారం చేస్తామని సర్పంచ్ భారతి హామీ ఇవ్వడం జరిగింది. స్థానిక సర్పంచ్ భారతి, వెంట వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షులు కామసాని పద్మనాభరెడ్డి, పంచాయతీ సెక్రెటరీ మునిరాజు, హౌసింగ్ ఇంజనీరింగ్ గిరిధర్, మాజీ ఎంపీటీసీ ఎర్రయ్య, తురకన్నయ్య, సంజీవయ్య, ముని కృష్ణయ్య, సురేష్, జయరామయ్య, మారకొండయ్య, వినోద్ కుమార్, గ్రామస్తులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## దాత సహకారంతో వాడుకులోకి ఆర్టీసీ మరుగుదొడ్లు



చౌడేపల్లి అక్టోబర్ 29 మనం న్యూస్: దాత సహకారంతో స్థానిక ఆర్టీసీ బస్టాండ్ లోని మరుగుదొడ్లు వాడుకలోకి తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నారు పలమనేరు మార్గంలోని ఆర్టీసీ బస్టాండ్ లో కొంతకాలంగా మరుగుదొడ్ల సమస్య ఉంది ముఖ్యంగా మహిళలు పడే అవస్థలు వర్ణనాతీతంగా ఉన్నాయి ఇటీవల పలమనేరు డిపో ఆర్టీసీ అధికారులు స్పందించి ఆర్టీసీ బస్టాండ్ ను శుభ్రపరిచే కార్యక్రమాన్ని చేపట్టారు అయితే మరుగుదొడ్లను వాడుకులోకి తేవాలని ప్రయాణికులు కోరగా పట్టణానికి చెందిన జనసేన నాయకుడు గందోడి చరణ్ రాయల్ తన సొంత నిధులతో ఆర్టీసీ బస్టాండులో ఉన్న మరుగుదొడ్లను వాడుకునేందుకు చర్యలు తీసుకున్నారు పొదల మాటున ఉన్న మరుగుదొడ్లను జెసిబి సాయంతో పారిశుద్ధ్య చర్యలు చేపట్టారు ఆర్టీసీ బస్టాండ్ నందు బోరు మోటరు విద్యుత్ సౌకర్యం ఉంది ఆర్టీసీ అధికారులు మరుగుదొడ్లను వాడుకలోకి తీసుకొచ్చేలా చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు లేనట్లయితే తనవంతుగా నూతన మరుగుదొడ్లు ఏర్పాటుకు కృషి చేస్తానని గందోడి చరణ్ రాయల్ తెలిపారు.



మాజీ శాసనసభ్యులు, మాజీ టీటీడీ పాలక మండలి అధ్యక్షులు భూమన కరుణాకర రెడ్డి కి తిరుపతి మరియు చిత్తూరు జిల్లాల అధ్యక్షులుగా నియమింపబడ్డ సందర్భంగా మాజీ మంత్రి,పుంగునూరు శాసనసభ్యులు పెదిరెడ్డి రామచంద్ర రెడ్డి దుశాల్వతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపి తమ పూర్తి సహాయసహకారాలు అందిస్తామని తెలియచేసారు.



## కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడుని కలిసిన పతి రాజు

చౌడేపల్లి అక్టోబర్ 29 మనం న్యూస్: కేంద్ర విమానయాన శాఖామంత్రి రామ్మోహన్ నాయుడును తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు లక్ష్మణ రాజు ( పతి రాజు ) కలిశారు బెంగళూరులోని తాజ్ హోటల్ లో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి ముందస్తు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు అనంతరం దుశ్యాలవాలతో ఘనంగా సన్మానించారు ఆయనతోపాటు తెలుగుదేశం నేత శ్రీరామ్ చిన్నబాబు ఉన్నారు.

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ చైర్ పర్సన్ కేసలి అప్పారావు



తిరుమల, అక్టోబర్ 29: నేటి మంగళవారం ఉదయం తిరుమల శ్రీవారిని వి ఐ పి విరామ సమయంలో రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ చైర్ పర్సన్ కేసలి అప్పారావు దర్శించుకున్నారు.

## మర్యాద పిలుపుకు మచ్చ తెచ్చింది

### అంబేద్కర్ వాదుల ఆగ్రహం




శ్రీకాళహస్తి , ఏర్పేడు మండలం , వికృతి మాల ప్రాంతంలో అగ్రవర్ణ నాయకులు పానకం సుధాకర్ రెడ్డి భూమి విషయంలో రెండు దళిత వర్గాల మధ్య చిచ్చు రేగింది. అంబేద్కర్ భవన్ నేత స్టార్ కృష్ణ వర్గీయులు ఒక వర్గం అయితే మరో వర్గం హేమావతి కి సంబంధించిన వ్యక్తులని... ఈ భూవాదం కాస్త స్టార్ కృష్ణ హేమావతిని తన డ్రైవర్ భార్య అని గౌరవంగా సంబోధించడం వల్లే రాద్ధాంతంగా మారిందని.. అంబేద్కర్ భవన్ నాయకులు కాకి వెంకటేష్ , శ్రీకాంత్ , చిన్నంకాల్లయ్య తదితర అంబేద్కర్ సంఘాల నాయకులు వివరించారు. తిరుపతి ప్రెస్క్లబ్లో మంగళవారం మీడియా ముందు వీరు మాట్లాడుతూ... ఆదివారం ఇదే ప్రెస్ క్లబ్లో తమ నేత స్టార్ కృష్ణ పై.. హేమవతి చేసిన ఆరోపణలలో స్పష్టత లేదని తెలియజేశారు. తమ దళిత యువతే తమను టార్గెట్ చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. చిన్న మాటను భూతద్దంలో చూపిస్తూ.... దానిని హేమావతి పెద్దదిగా మార్చి ఇదే ప్రెస్ క్లబ్లో మాట్లాడిన మాటలను ఖండించారు.

## రెవెన్యూ రికార్డుల్లో తప్పు ఓప్పులను సరి చేయడమే గ్రామ సభ

### 4తహశీల్దారు శివరామ సుబ్బయ్య




చంద్రగిరి, అక్టోబర్ 29, మనం న్యూస్ : రెవెన్యూ రికార్డుల్లో తప్పు ఓప్పులను సరి చేయడమే రెవెన్యూ గ్రామ సభ ముఖ్య ఉద్దేశమని తహశీల్దారు శివరామ సుబ్బయ్య అన్నారు.మంగళవారం మండల పరిధి. శేషాపురం గ్రామంలోని సమావేశ మందిరం నందు రెవెన్యూ గ్రామ సభ తహశీల్దారు శివరామ సుబ్బయ్య అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మార్వో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమరావతి వారు రీ సర్వే జరిగిన ప్రాంతాలలో రెవెన్యూ రికార్డులో తప్పుల ప్రక్షాళనకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. అదేవిధంగా భూమి తగాదాలు సెక్షన్ 22(ఎ), రెవెన్యూ రికార్డుల్లో పేర్లు మార్పు, పట్టా పాస్ బుక్ సబ్ డివిజన్, భూమి విస్తీర్ణం కరెక్షన్ మొదలగున్నవి ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించి, రిజిస్టర్ నందు నమోదు చేసి ఆన్లైన్ లో పొందుపరుస్తున్నామని తెలిపారు. ఈ క్రమంలో వచ్చిన ఫిర్యాదులు రెవెన్యూ రికార్డుల్లో పేర్లు మార్పు, పట్టా పాస్ బుక్ సబ్ డివిజన్, భూమి విస్తీర్ణం కరెక్షన్,సుమారు 37 అర్జీలు వచ్చాయని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల సర్వేర్ సురేష్ బాబు, ఆర్ ఐ, వీఆర్వో, సచివాలయ సిబ్బంది, గ్రామ సర్వేర్ రైతులు , ప్రజలు పాల్గొన్నారు.





# కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమ ప్రభుత్వం

(మొదటి పేజీ తరువాయి)

ప్రజా ప్రతినిధులు, జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ శ్రీమతి నారపు రెడ్డి మౌర్య, గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, జిల్లా అధికారులు పాల్గొన్నారు.జిల్లా ప్రగతిపై కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా, శాంతి భద్రతలపై జిల్లా ఎస్పీ వివరించగా పలువురు ప్రజా ప్రతినిధులు లేవనెత్తిన అంశాలపై చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధిపై ముఖ్యమంత్రి మార్గదర్శనంలో తిరుపతి జిల్లా లో అమలవుతున్న ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాలపై శాంతి భద్రతలపై సమీక్ష నిర్వహించడం జరిగిందని అన్నారు. తిరుమల వేంకటేశ్వర స్వామి కొలువైన జిల్లాలో ఇంఛార్జి మంత్రిగా తాను రావడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. సంక్షేమం, అభివృద్ధి రెండు సమాంతరంగా అభివృద్ధి చెందాలని పనిచేస్తున్న విజన్ ఉన్న ముఖ్యమంత్రి మన రాష్ట్ర ముఖ్యమంత్రి అని కొనియాడారు. గౌ. ముఖ్యమంత్రి గారు మొదటగా తాను ఐదు ఫైళ్ళపై మెగా డిఎస్సీ, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, పెంచిన పెన్షన్లు, అన్నా క్యాంటీన్ల పునరుద్ధరణ, స్కిల్ సెన్సస్ ఫైళ్లపై సంతకం పెట్టారని అన్నారు.

మెగా డిఎస్సీ సుమారు 16,347 ఉద్యోగాల ఫైలుపై సంతకం చేశారని అన్నారు. పెన్షన్ల పెంపు ద్వారా పెంచిన ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్లను ఒకటో తారీఖున లబ్ధిదారుల ఇంటి వద్దనే పంపిణీ చేస్తున్నామని, తొలి రోజుననే సుమారు 95 శాతంపైగా పెన్షన్ల పంపిణీ చేయడం జరుగుతోందని, మన తిరుపతి జిల్లాలో చక్కగా అధికారులు సమన్వయంతో పెన్షన్ల పంపిణీ జరుగుతోందని అన్నారు. ప్రతి పేద వాడికి కడుపు నిండా మూడు పూటలా భోజనం పెట్టాలనే సదుద్దేశంతో నామ మాత్రపు ధర రూ.5 కే పట్టణ ప్రాంతాల్లో అన్నా క్యాంటీన్లలో అందిస్తూ వాటిని ప్రారంభించడం జరిగిందని అన్నారు. 130 రోజుల్లో రోజుకు ఒక మంచి పని చేసేలా మంచి పథకాలు అందిస్తూ రోజుకు ఇరవై గంటలు మన ముఖ్యమంత్రి కష్టపడి పని చేస్తున్నరని కొనియాడారు. గత 5 సం.ల ప్రభుత్వంలో మన రాష్ట్రం 15 సం.ల వెనక్కు వెళ్ళిపోయిందని మన రాష్ట్రానికి పునః వైభవం తెచ్చేలా మన ముఖ్యమంత్రి అనుక్షణం పని చేస్తున్నారని తెలిపారు. ప్రపంచం మొత్తం, మన దేశం, పరిశ్రమలు ఇప్పుడు మన రాష్ట్రం వైపు చూస్తున్నాయని ఎందుకంటే విజన్ ఉన్న నాయకుడు మన సిఎం చంద్ర బాబు నాయుడు అని ప్రగాఢ విశ్వాసం వారికి ఉందని అన్నారు. రాబోయే 23 సం. లకు ప్రణాళికా వేసుకుని మన రాష్ట్రం అగ్ర స్థానంలో ఉండేలా చేయాలనే లక్ష్యంతో స్వర్ణాంధ్ర విజన్ 2047 తో ముందుకు వెళ్తున్నామని అన్నారు. ప్రజలకు ఇసుక భారం కాకూడదని ఉచిత ఇసుక పాలసీ ద్వారా ప్రభుత్వానికి ఎలాంటి ఆదాయం ఆశించకుండా ప్రజలకు అందుబాటులో ఉచిత ఇసుక అందించే దిశలో ముఖ్యమంత్రి అనేక మార్గదర్శకాలు చేశారు. సీనేరేజి కూడా తీసేసారని, ఇసుక అక్రమ రవాణా ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని చర్యలు ఉంటాయని తెలిపారు. పక్కాగా సీసీ కెమెరాల ద్వారా నిఘా ఉండాలని సూచించారు. ఉంచిత ఇసుక పాలసీ పై ఎలాంటి అపోహలు వద్దని అన్నారు. పేదలకు అందుబాటులో ఇసుక ఉండాలనే లక్ష్యం అని, వారికి స్థానికంగా అందుబాటులో ఉండే ఇసుకను ఎడ్ల బండి, ట్రాక్టర్లతో వారి స్వంత అవసరాలకు తీసుకెళ్లడానికి ఎలాంటి అభ్యంతరం లేదని అన్నారు. యాప్ పారదర్శకంగా అమలుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. కూటమి ప్రభుత్వంలో గత నాలుగు నెలల్లో అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలు అయ్యాయని తెలుపుతూ సిఎం గారు శ్రీసిటీ నందు పలు పరిశ్రమల ప్రారంభం, భూమి పూజ చేశారని గుర్తు చేశారు. అలాగే మన తిరుపతి జిల్లాలో ఎన్నో పర్యాటక ప్రాంతాలు ఉన్నాయని, తిరుమల శ్రీవారిని దర్శించుకునేందుకు వచ్చే యాత్రికులు, ఇతర అవసరం నిమిత్తం వచ్చే వారు కలిపి సుమారు లక్ష మంది ప్రతి రోజు తిరుపతి జిల్లా సందర్శిస్తున్నారని, ఈ ప్రాంతాన్ని ఆతిథ్య రంగం, పర్యాటకంగా అభివృద్ధికి ఎంతో అవకాశాలు ఉన్నాయని అన్నారు. రిసార్ట్స్ ఏర్పాటు ద్వారా కూడా ఎన్నో అవకాశాలు ఉన్నాయని తెలిపారు. పులికాట్ సరస్సు ముఖ ద్వారం దగ్గర పూడిక తీసే కార్యక్రమం కు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. గత ప్రభుత్వ ఐదు సంవత్సరాలలో ఫ్రీ హోల్డ్ పేరుతో పేదవారి భూములను అన్యాక్రాంతం చేసుకున్నారని మన తిరుపతి జిల్లాలో కూడా ఇలాంటి కేసులు ఎక్కువగా ఉన్నాయని, ఫ్రీ హోల్డ్ చేసిన భూముల రిజిస్ట్రేషన్ అయిన వాటి వెరిఫికేషన్ సర్వే ప్రక్రియ జరుగుతోందని రాష్ట్ర వ్యాప్తంగా ఇంకా పూర్తి కాలేదని అందుకొరకు మరొక 15 రోజులు పొడిగించి నవంబర్ 15 నాటికి సదరు అంశంపై నివేదిక ఆధారంగా గౌరవ ముఖ్యమంత్రి కి నివేదించి తదుపరి చర్యలు చేపడతామని తెలిపారు. సదరు ఫ్రీ హోల్డ్ రిజిస్ట్రేషన్లు అధికంగా జరిగిన జిల్లాలలో తిరుపతి జిల్లా ఉన్నదని, వెరిఫికేషన్ ప్రక్రియ కొరకు7 గురు డిప్యూటీ కలెక్టర్లు ఈ పనిలో ఉన్నారని అన్నారు. అక్రమాలు జరిగిన వాటిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. గౌరవ శాసనసభ్యులు శాసనమండలి సభ్యులు పలు విలువైన సూచనలు ఈ సమావేశంలో ఇచ్చారని క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహిస్తామని జిల్లాను ప్రగతిలో నడిపించుటకు అన్ని విధాల చర్యలు చేపడతామని తెలిపారు.

గంజా అరికట్టడానికి పోలీస్ జిల్లాలో చర్యలు చైతన్య పరచడం, ఎన్ఫోర్స్ చేయడం, కేసులు పెట్టడం జరుగుతోందని, మన రాష్ట్ర ముఖ్యమంత్రి గాంజా, డ్రగ్స్ రహిత రాష్ట్రం దిశగా చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. పేద వాడిని అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి కట్టుబడి ఉన్నారని అన్నారు.

విద్యుత్ అంశంలో కూడా స్పష్టంగా తెలియజేయడం అంటే 6400 కోట్ల భారం ప్రజలపై పెంచుతున్నారని అసత్య ప్రచారం చేస్తున్నారని,విద్యుత్ చార్జీలు పెంచాలని ప్రభుత్వానికి లేదని,

గతంలో 2015-19 లో మిగులు విద్యుత్ ద్వారా ప్రజలకు మెరుగైన విద్యుత్ అందించామని అన్నారు. గత ప్రభుత్వ పాలనలో తొమ్మిది సార్లు విద్యుత్ చార్జీలు పెంచారు. గతంలో నష్టాలు ద్వారా నే ఇప్పుడు ఈ పరిస్థితి ఏర్పడినది అని తెలిపారు. ప్రతి పేద వాడికి ఆత్మగౌరవం కల్పించాలనే లక్ష్యంతో గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించి ప్రజలను అభివృద్ధిలో భాగస్వాములను చేసి 4500 కోట్ల రూపాయల ప్రణాళికలతో పలు కార్యక్రమాలు చేపట్టడానికి చర్యలు చేపట్టామని అన్నారు. రాబోవు జనవరి 2025 నాటికి ఆర్ అండ్ బి రోడ్లను గుంతలు లేని రోడ్లుగా చేసే దిశలో భాగంగా కేబినెట్ నిర్ణయం తీసుకుని పనుల మంజూరుతో పాటు పనులు ప్రారంభించి చర్యలు చేపడుతున్నామని అన్నారు. అలాగే పల్లె పండుగ కింద గ్రామీణ రహదారులు బాగు చేస్తున్నామని అన్నారు. ఇన్చార్జి మంత్రిగా అన్ని శాఖలకు సంబంధించి ఎలాంటి లోటుపాట్లు ఉన్నా వాటిని సవరించి అన్ని విధాలుగా తిరుపతి జిల్లా అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని, మంచి సమాజం ఏర్పాటుకు మన రాష్ట్ర ముఖ్యమంత్రి కట్టుబడి ఉన్నారని అన్నారు. అనంతరం మంత్రిగారిని జిల్లా యంత్రాంగం సన్మానించడం జరిగింది.

# రాయలేలిన చంద్రగిరికి పూర్వ వైభవాన్ని తీసుకొస్తాం..

(మొదటి పేజీ తరువాయి)



తిరుపతిలోని చంద్రగిరి ఎమ్మెల్యే పార్టీ కార్యాలయంలో చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని చర్చించారు. నియోజకవర్గ సర్వతోముఖాభివృద్ధే ధ్యేయంగా .., అధికారులు, కూటమి శ్రేణుల సమన్వయంతో పనిచేసి, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడి కలలను సాకారం చేద్దామని సంకల్పించారు. అనంతరం తిరుపతి బైపాస్ రహదారికి దక్షిణ బాగాన నూతనంగా నిర్మిస్తున్న తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని ఎంపీ దగ్గుమళ్ళ, ఎమ్మెల్యే పులివర్తి నాని.. సందర్శించారు.

తర్వాత చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు మాట్లాడుతూ ఎమ్మెల్యే పులివర్తి నాని సహకారంతో చంద్రగిరిని అన్ని రకాల అభివృద్ధి చేస్తామన్నారు. ఇప్పటికే పాకాల రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతంలో రైల్వే డిపో కోచ్ ను నిర్మించేందుకు కేంద్ర రైల్వే శాఖ ఆమోదం తెలిపిందనీ.., వచ్చే ఏడాది మార్చిలో పనులను ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.తద్వారా నిరుద్యోగ యువతీ, యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు వీలవుతుందని ఆయన తెలియజేశారు. భవిష్యత్తులో మరిన్ని సంస్కరణ తీసుకువచ్చి, పేదలలేని చంద్రగిరి నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు తన కృషి చేస్తామన్నారు. పార్టీ ఆదేశాన్ని శిరోధార్యంగా భావించి, ఎమ్మెల్యే పులివర్తి నాన్ని చంద్రగిరి నియోజకవర్గంలో గతం కంటే ప్రస్తుతం సభ్యత నమోదును పెంచేందుకు చేపట్టిన చర్యలు అభినందనీయమన్నారు. ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ.. పనిచేసే పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు రూపంలో తమకు లభించడం సంతోషదాయకమన్నారు. చంద్రగిరి అభివృద్ధికి ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు కట్టుబడి పనిచేయడం ఆయన చిత్తశుద్ధికి నిదర్శనం అన్నారు. ఆయన సహాయసహకారాలతో చంద్రగిరి నియోజకవర్గంలోని పల్లె ప్రాంతాల ప్రగతికి బాటలు వేస్తానని ఆయన ధీమా వ్యక్తంచేశారు.

# తూచ్... మేము వస్తున్నాం... అన్ని సర్దుకోండి..!?

(మొదటి పేజీ తరువాయి)

పాటు అధికారులు తుంగలో తొక్కుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఇదే తరహాలో నాయుడుపేట పట్టణంలో ఉన్న ప్రైవేట్ ఆస్పత్రుల యాజమాన్యాలు, వైద్యులు అందరూ ఏకమై ఓ నిర్ణయానికి వచ్చినట్లు విశ్వసనీయ సమాచారం. రోగుల వద్ద నుంచి వివిధ రకాల పరీక్షలతో దోచుకోవడమే వృత్తిగా పని చేయాలని ప్రతిజ్ఞ చేసుకున్నట్లు సమాచారం. ఈ ప్రక్రియలో ఎక్కడైనా సమస్య తలెత్తితే పరపతి తో కూడిన ప్రలోభాలతో పాటు, మామూళ్లతో వాటిని అణిచివేయాలని ముక్తకంఠంతో శపథం చేసినట్లు విశ్వసనీయ సమాచారం. ప్రజలేమో వైద్యులు నమ్ముకుని ఆసుపత్రికి వస్తే వైద్యులేమొ రోగుల పట్ల కర్కశకంగా వ్యవహరిస్తున్న తీరుపై సర్వత్రా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఏది ఏమైనప్పటికీ మంగళవారం తిరుపతి జిల్లా నాయుడుపేటలో జరిగిన జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారుల పరిశీలన మాత్రం వివాదాస్పదంగానే ముగిసినట్లు ప్రజలు చర్చించుకోవడం మరో విశేషం. వైద్యంపై పూర్తి అవగాహన ఉన్న జిల్లా కలెక్టర్ ను తప్పుదోవ పట్టించేందుకు జిల్లా వైద్య శాఖ అధికారులు చేస్తున్న వ్యవహార శైలిపై సర్వత్రా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఇకనైనా జిల్లా కలెక్టర్ నాయుడుపేట ప్రవేట్ ఆసుపత్రులపై ప్రత్యేక దృష్టి సారించి నిఘా వ్యవస్థ ద్వారా సమగ్ర విచారణ చేపట్టి రోగులను నిలువు దోపిడీకి గురి చేస్తున్న ప్రైవేట్ ఆస్పత్రులను గుర్తించి వాటిపై చట్టపరమైన చర్యలు తీసుకొని రోగులకు నాణ్యమైన వైద్యం అందేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

# ఇందుకూరుపేట జంగం వారి దొరువు గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం







ఇందుకూరుపేట,(అక్టోబర్ 29),మనం న్యూస్:మంగళవారం ఇందుకూరుపేట మండలంలోని ఇందుకూరుపేట మరియు జంగం వాని దోరువు గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని మండల వ్యవసాయ శాఖ వారు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏ. డి. ఏ ఏ రాజ్ కుమార్ మాట్లాడుతూ ఆర్ఎన్ఆర్-15048 పోసుకునే రైతులు నవంబర్ 15 నుంచి డిసెంబర్ 15 లోపల మాత్రమే నారు మరియు నాట్లు వేసుకోవాలని తెలియజేశారు . ఇలా నాట్లు వేసుకోవటం వల్ల త్వరగా వెన్ను తీయకుండా, సకాలంలో వెన్ను తీసి, దిగుబడి ఇస్తుంది అన్నారునవంబర్ నెల నుంచి ఎన్ ఎల్ ఆర్ -34449, కే ఎన్ ఎం -1638 అనుకూలంగా ఉంటాయనీ రైతులకు తెలియజేశారు. ఎం.ఏ ఓ. రఘునాథరెడ్డి మాట్లాడుతూ నారుమడిని పొలంలో ఎత్తైన ప్రదేశంలో పోసుకోవాలన్నారు. ఒకకేజీ విత్తనాలకి ,ఒక గ్రాము కార్బండిజం కలిపి విత్తన శుద్ధి నిర్వహించుకోవాలని తెలియజేశారు.చివరి దుక్కి లో నారు పోసుకోవాలి, నారు పోసుకున్న 15 రోజుల లోపల 2.7 కిలోగ్రాములు యురియా ,6.25 కిలో గ్రామము సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ ,1.67 కిలో గ్రామము పొటాస్ వేసుకోవాలని తెలియజేశారు.కలుపు నివారణ కోసం ఒక లీటర్ నీటికి 2.5 మిల్లీమీటర్లు క్లోరి ఫైర్ పాస్ కానీ లేదా 1.5 గ్రాములు ఎసిపేట్ ఒక లీటర్ నీటి కలుపుకొని పిచికారి చేయాలి అని తెలిపారుఈ చలికాలంలో అగ్గి తెగులు రాకుండా ఒక లీటర్ నీటికి 0.6 గ్రాముల ట్రై సైక్లోజోల్ కలుపుకొని పిచికారి చేసుకోవాలని తెలియజేశారు.జింకు నివారణ కొరకు ఒక లీటర్ నీటికి 2 గ్రాముల జింక్ సల్ఫేట్ కలుపుకొని పిచికారి చేసుకొని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో విహెచ్ దీక్షిత మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.



## జొన్నవాడ సాల్మన్ పురంగ్రామాల్లో పొలం పిలుస్తోంది




సందర్శించిన అధికారులు బుచ్చిరెడ్డిపాలెం ,(అక్టోబర్ 29),మనం న్యూస్ :మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగాజొన్నవాడ, పెనుబల్లి గ్రామ మజర సాల్మాన్ పురం గ్రామాలను సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కోవూరు సహాయ వ్యవసాయ సంచాలకులు ,డి . సుజాత సందర్శించిన సందర్భంగా మాట్లాడుతూ రైతులు రసాయనిక ఎరువుల వాడకాన్ని తగ్గించి ప్రకృతి వ్యవసాయం వైపు ఆసక్తి చూపాలని తెలియజేయడం జరిగింది. ప్రకృతి వ్యవసాయం చేయడం వల్ల నేల ఆరోగ్యాన్ని కాపాడవచ్చునని తెలియజేయడం జరిగింది .మండల వ్యవసాయ అధికారి ఎం .సురేందర్ రెడ్డి మాట్లాడుతూ రబీ సీజన్లో వేసుకోవాల్సిన వరి రకాలను వాటి కాల పరిమితులను గురించి వివరించడం జరిగింది. దీర్ఘకాలిక వరి రకాలను అక్టోబర్ 15 నుంచి నవంబర్ 15 వ తేది వరకు, స్వల్పకాలిక రకాలను నవంబర్ 15 నుంచి డిసెంబర్ 15 తేదీ వరకు వేసుకోవచ్చునని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జొన్నవాడ సర్పంచ్ కందికట్టు. పెంచలయ్య మాట్లాడుతూ ప్రభుత్వ రాయతీ పథకాలను రైతులకు తెలియజేసి చిన్న, సన్నకారు రైతులకు అందజేయాలని వారు కోరడం జరిగింది .ఈ కార్యక్రమంలో ఏఈఓ ఎస్ .ఇందు, విఏఏ ఎన్ .రాజశేఖర్ మరియు రైతులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య పనులు పరిశీలించిన హెల్త్ ఆఫీసర్



నెల్లూరు,మనం న్యూస్, (కార్పోరేషన్): నెల్లూరు నగరపాలక సంస్థ ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ చైతన్య పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా మంగళవారం స్థానిక 17వ డివిజన్ ముత్తుకూరు రోడ్డు, 45వ డివిజన్ మినీ బైపాస్ రోడ్డు, రంగనాయకుల పేట గేట్ సెంటర్, 53, 54 డివిజన్లు వెంకటేశ్వర పురం ఫ్లైఓవర్, 15 డివిజన్ బాలాజీ నగర్ అన్నపూర్ణ అపార్ట్మెంట్, 16 డివిజన్ బఫెలో స్ట్రీట్ లను పరిశీలించారు. ఆయా ప్రాంతాల్లో జరుగుతున్న రోడ్ల పరిశుభ్రత లో భాగంగా డివైడర్ల వద్ద మట్టి తొలగించుట, రోడ్ల అంచున మట్టి,బ్లాక్ స్పాట్స్ వద్ద చెత్త తొలగించుట , డ్రైన్ కాలువల పూడికతీత వంటి తదితర పనులను పర్యవేక్షించారు.

## అలంకారప్రాయంగానిరుపయోగంగావాటర్ ట్యాంకులు



కోవూరు, (అక్టోబర్ 29),మనం న్యూస్: కోరు నియోజకవర్గంలో వాటర్ ట్యాంకులు నిరుపయోగంగా మరి అలంకారంగా దర్శనమిస్తున్నాయి తాగేందుకు గుక్కెడి నీళ్లు రాని పరిస్థితి నెలకొందని ప్రజలు చెబుతున్నారు గత వైసీపీ ప్రభుత్వంలో ప్రవేశపెట్టిన రక్షిత మంచినీటి పథకం కింద కట్టించిన వాటర్ ట్యాంకులు అలంకారానికి మాత్రమే ఉన్నాయని ఆ ట్యాంకులను అధికారులు నాయకులు పట్టించుకోకపోవడం బాధాకరంగా ఉందని పలువురు ఆరోపిస్తున్నారు

## రాష్ట్రస్థాయి అండర్ 14 క్రికెట్ పోటీలకు జిబిఆర్ విద్యార్థి



ముత్తుకూరు,(అక్టోబర్ 29),మనం న్యూస్: నెల్లూరులోని ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో జరిగిన అండర్ 14 క్రికెట్ పోటీలలో ముత్తుకూరు విబిఆర్ స్కూల్ విద్యార్థి అయిన దుంపల ధవన్ తేజ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్టు ప్రిన్సిపాల్ రమేష్, మేనేజర్ రాము, పి ఈ టి ప్రకాష్ లు తెలిపారు. వివిఆర్ ఉన్నత పాఠశాలలో మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ తమ పాఠశాలకు చెందిన దుంపల దవం తేజ నవంబర్ 6, 7 తేదీలలో కోనసీమ జిల్లాలోని అమలాపురంలో జరిగే రాష్ట్రస్థాయి అండర్ 14 క్రికెట్ పోటీలు ఈ జిల్లా జట్టు తో కలిసి ఆడతాడని, ఆ జట్టులో ధవన్ తేజం ఎంపిక చేసినట్టు వారు తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ప్రిన్సిపాల్ తదితరులు విద్యార్థిని అభినందించారు. ఈ విద్యార్థి మండల కేంద్రంలోని కొత్త దళితవాడకు చెందిన విద్యార్థి.

# అక్షరాసులుగా చేయడంలో పూర్తి సహకారం అందించాలి

### కలెక్టర్ ఆనంద్




నెల్లూరు మనం న్యూస్: జిల్లాలోని 18 సంవత్సరాలు దాటిన సుమారు 20 వేల మంది నిరక్ష్యరాస్యులను అక్షరాస్యులను చేయడానికి ఉల్లాస్ ( సమాజంలోని అందరికీ జీవితకాల అభ్యాసనపై అవగాహన) కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఒ. ఆనంద్ అన్నారు. ఉల్లాస్ పై ఎంపీడీవోలు, ఏపీఎంలకు జిల్లాస్థాయి శిక్షణ కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని డిఆర్డిఏ సమావేశపు హాల్లో మంగళవారం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అక్షరాస్యులుగా చేయడంలో ఎంపిడిఓలు,వయోజన విద్య ఎ పి ఒ లు పూర్తి సహకారం అందించాలన్నారు. గ్రామాలలో నిరక్షరాస్యులైన స్వయం సహాయ సంఘ సభ్యులు, అంగన్వాడీ ఆయాలు,నైట్ వాచ్మన్లు తదితరులను గుర్తించి ఉల్లాస్ కార్యక్రమంలో అక్షరాస్యులుగా చేయాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త భాగస్వామ్యంతో జిల్లాలోని నిరక్షరాస్యులకు

ప్రాథమిక అక్షరాస్యత మరియు సంఖ్యా శాస్త్రం మాత్రమే కాకుండా 21వ శతాబ్దపు పౌరునికి అవసరమైన క్రిటికల్ లైఫ్ స్కిల్స్ (ఆర్థిక అక్షరాస్యత, డిజిటల్ అక్షరాస్యత, వాణిజ్య నైపుణ్యాలు, ఆరోగ్య సంరక్షణ మరియు అవగాహన) వంటి ఇతర విభాగాలను కూడా అందించడం ఈ పథకం యొక్క లక్ష్యమన్నారు. ఇందుకోసం ప్రత్యేక మొబైల్ అప్లికేషన్ కూడా తయారు చేసారన్నారు. జిల్లాలో 2 మండలాల్లో సదరు యాప్ ను ప్రయోగాత్మక టెస్ట్ కూడా చేయడం జరిగిందన్నారు. గతంలో జిల్లాలో సాక్షరత భారత్ ద్వారా నిరక్షరాస్యతను తగ్గించి, అక్షరాస్యతా శాతం పెంచేందుకు అనేక కార్యక్రమాలు జరిగాయన్నారు. ఇప్పటివరకు ఉన్నటువంటి లెక్కల ప్రకారం జిల్లాలో సుమారు 90 శాతం అక్షరాస్యత ఉన్నదని, దానిని వంద శాతం పెంచేందుకు అందరూ కృషి చేయాలన్నారు. ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను గ్రామ స్థాయిలో అమలు చేయుటలో ఎంపీడీవోలది కీలక పాత్రయని, అలాగే జిల్లాలో సంపూర్ణ అక్షరాస్యత సాధించుటలో వారి పాత్ర గణనీయంగా ఉంటుందన్నారు. సంపూర్ణ అక్షరాస్యత సాధనకు ఈసారి డిఆర్డిఏ ను కూడా ప్రభుత్వం భాగస్వామ్యం చేయడం జరిగిందన్నారు. ఇందుకోసం నవంబర్ మాసంలో రెండు వారాలపాటు నిరక్షరాస్యుల వివరాల కోసం ప్రత్యేక సర్వే నిర్వహించాలన్నారు. గ్రామాల్లోని ప్రతి ఒక్కరిని ఈ సర్వేలో భాగస్వామ్యం చేస్తేనే మంచి ఫలితాలు ఉంటాయన్నారు. ఈ సర్వే కు అమల్లో ఉన్న పథకాలకు ఎటువంటి సంబంధం లేదని ,కేవలం నిరక్షరాస్యులను గుర్తించడానికి మాత్రమే అని వారిలో అవగాహన కల్పించాలన్నారు. ఇందుకోసం ఎంపీడీవోలు, ఏపీఎంలు వ్యక్తిగత శ్రద్ధ పెట్టి పనిచేయాలన్నారు. రాష్ట్రంలోనే శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాను ప్రత్యేక స్థానంలో నిలబెట్టే అవకాశం ఉన్నదన్నారు. సర్వే పూర్తయిన తదుపరి స్వచ్ఛందంగా సేవ చేసే చురుకైన యువతను, రిటైర్ అయిన ఉద్యోగులను, ఆసక్తిగల ఔత్సాహితులను ఎంపిక చేసి శిక్షణ కార్యక్రమాలకు వినియోగించేందుకు సిద్ధంగా ఉంచాలన్నారు.

**గృహాలలో సోలార్ విద్యుత్ ప్లాంట్‌లు ఏర్పాటు చేసుకోండి...**

ప్రధానమంత్రి సూర్యఘర్ ముఫ్త్ బిజిలి యోజన పథకం గురించి పట్టణాలు ,గ్రామాల్లో విస్తృత ప్రచారం నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. గృహ అవసరాలకు వినియోగించుకునేందుకు సోలార్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుకు ఆసక్తి గల వారిని సంబంధిత వెబ్సైట్లో నమోదు చేయుటకు చర్యలు తీసుకోవాలన్నారు. సబ్సిడీలు, రుణ సౌకర్యం తో పాటు కొన్నాళ్ల తర్వాత విద్యుత్ ను ప్రభుత్వానికి విక్రయించడం ద్వారా ఆదాయం కూడా పొందవచ్చునన్నారు. కావున మండల స్థాయిలో ఎంపీడీవోలు వ్యక్తిగత శ్రద్ధ తీసుకొని ప్రత్యేక సమావేశాలు నిర్వహించి ప్రజా భాగస్వామ్యం పెంచేందుకు కృషి చేయాలన్నారు.


వయోజన విద్య జిల్లా ఉపసంచాలకులు మహమ్మద్ ఆజాద్ మాట్లాడుతూ నిరక్షరాస్యులైన స్వయం సహాయక సంఘ సభ్యులు, ప్రభుత్వ బడుల్లో పనిచేసే ఆయాలు, కుక్స్, హెల్పర్లు, నైట్ వాచ్మెన్లు, అంగన్వాడీ వర్కర్లు తదితర లక్ష్య గ్రూపులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు అధికారులులందరూ కృషి చేయాలన్నారు. గ్రామస్థాయిలోని ప్రతి అంగన్వాడి సెంటర్ సాయంత్రం 5 నుండి 7 గంటల వరకు వయోజన విద్యా కేంద్రంగా పనిచేస్తుందన్నారు. ఉల్లాస్ ను పటిష్ఠంగా అమలు చేయడానికి మండల స్థాయిలో ఎంపిడిఓ అధ్యక్షతన కమిటీలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ పిడి హేనా సుజన్, జిల్లాలోని అందరు ఎంపీడీవోలు డి ఆర్ డి ఎ ఏపీఎంలు పాల్గొన్నారు.




## ఉపాధ్యాయ వృత్తికి వన్నెతెచ్చిన కోడూరు జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు అవధానం

తోటపల్లి గూడూరు, (అక్టోబర్ 29),మనం న్యూస్: ఉపాధ్యాయ వృత్తికి వన్నెతెచ్చిన కోడూరు జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు అవధానం సత్యనారాయణ మూర్తి అని తోటపల్లి గూడూరు వేణుగోపాల రెడ్డి జయ రామానాయుడు పేర్కొన్నారు. మండలంలోని కోడూరు గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో హెచ్ఎం గా పనిచేస్తున్న అవధానం సత్యనారాయణ ఈనెలఉద్యోగ విరమణ సందర్భంగా నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొని ఆయన సేవలను కొనియాడారు . ఈ సందర్భంగా మాట్లాడుతూ దాదాపు 41 సంవత్సరాలు ఉపాధ్యాయ వృత్తిలో ఆయా మండలాలలో పనిచేసి తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న వ్యక్తిగా ఆయన పేర్కొన్నారు. నిర్వహణలో ఎలాంటి సెలవులు వాడకుండా మెడికల్ లీవులను సైతం పక్కనపెట్టి పాఠశాలకు క్రమం తప్పకుండా వచ్చేవారని తెలిపారు. ఇందుకూరుపేట ఎంఈఓ లు నాయక్ సునీల్ తమ సందేశాలలో సత్యనారాయణ మూర్తి కృషిని అభినందించారు. రాష్ట్ర యుటిఎఫ్ నేత బాబిరెడ్డి సత్యనారాయణమూర్తితో తనకు సన్నిహిత సంబంధాలు ఉన్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సత్యనారాయణమూర్తిని తోటపల్లి గూడూరు ఇందుకూరుపేట ముత్తుకూరు మండలాల ఉపాధ్యాయులు బంధుమిత్రులు ఆయనను శాలువాలతో సత్కరించి అభినందించారు. ఈ అభినందన సన్మాన కార్యక్రమంలో కోడూరు ఉపాధ్యాయులు వి సుజాత వి మాధవి లక్ష్మి సత్యనారాయణమూర్తి కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఈ విధంగా ఉంటే కార్పొరేషన్ కు ఎంత ఆదానో





నెల్లూరు, మనం న్యూస్, (కార్పోరేషన్ ): నగరపాలక సంస్థలో కొందరు అధికారులు అద్దె వాహనాలు వినియోగిస్తూ తనిఖీలు నిర్వహిస్తున్నారు . దీంతో నగరపాలక సంస్థలో అద్దె వాహనాలు వినియోగించే వారి వల్ల నగరపాలక సంస్థకు కొంత గండి పడుతూనే ఉంది. మంగళవారం నగరంలోని పలు ప్రాంతాల్లో నగరపాలక సంస్థ హెల్త్ ఆఫీసర్ చైతన్య తన సొంత బుల్లెట్ వాహనంతో పారిశుద్ధ్యం పై తనిఖీలు నిర్వహించడం జరిగింది. ఇదేవిధంగా రోజు అద్దె వాహనాలు వినియోగిస్తున్న అధికారులు ఆయన ను ఆదర్శంగా తీసుకుంటే నగర పాలక సంస్థ లో అద్దె వాహనాలకు చెల్లించే అద్దె ను ఆదా చేస్తే నగర పాలక సంస్థ రాబడి పెరిగే అవకాశం ఉందని పలువురు అంటున్నారు.

## డి యంకండ్రిగ నందు

## 14 ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమం

### సీజనల్ వ్యాధులు పట్ల ప్రజలకు అవగాహన



ఇందుకూరుపేట, (అక్టోబర్ 29),మనం న్యూస్: ఇందుకూరు పేట మండలం, జగదేవిపేట పి హెచ్ సి, పరిధిలోని డి. యం. కండ్రిక నందు 104, ఫ్యామిలీ పిజీషియన్ కార్యక్రమం పి హెచ్ సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సి, కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో జరిగినది. ఈ కార్యక్రమం లో ఆరోగ్యం బాగలేక చూపించుకునుటకు వచ్చిన వారికి డాక్టర్ కిషోర్ కుమార్ గారు పరీక్షించి, అవసరమైన వారికి బి పి, షుగర్,హెచ్ బి, జ్వరం, రక్త పరీక్షలు జరిపి మందులు ఇవ్వడం జరిగినది. గర్భవతులకు, ప్రత్యేకముగా, హైట్, వెయిట్, షుగర్, హెచ్ బి పరీక్షలు జరిపి ఐరన్, పోలిక్ యాసిడ్, కాల్షియయం మాత్రలు ఇవ్వడం జరిగినది, దీర్ఘాకాలం గా నడవలేని, మంచానికి పరిమితమైన వారి ఇంటికి, డాక్టర్ గారు మరియు సిబ్బంది వెళ్లి చూసి అవసరమైన మందులు ఇవ్వడం జరిగినది. సీజనల్ వ్యాధుల పై ప్రజలకు అవగాహన కల్పించడం జరిపునది. ఈ కార్యక్రమం లో డాక్టర్ సి. కిషోర్ కుమార్, యం యల్ హెచ్ పి, నందిని, ఏ యన్ యం. కే. శ్రీ కల్పవల్లి, హెల్త్ అసిస్టెంట్ బి. మాధవ, ఆశా కార్య కర్త, హైమావతి, 104, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# అపహరణకు గురైన బాలుడు ఆచూకీ లభ్యం

### కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే కృష్ణారెడ్డి





కావలి, మనం న్యూస్: కావలి వెంగళరావు నగర్ లో అపహరణకు గురైన పల్లాపు తేజ(14)నెలల బాలుడి కథ సుఖాంతం అయింది. ఉయ్యాలలో ఉన్న బాలుడు గత దినం గుర్తు తెలియని వారు అపహరించగా మంగళవారం రాత్రి పోలీసులు ఆచూకీ కనుగొన్నారు. చిన్నారి తేజ కుటుంబాన్ని ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి సందర్శించారు. సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణారెడ్డి మాట్లాడుతూ కావలి రెండవ పట్టణ పరిధిలోని వెంగళరావు నగర్ లో అపహరణకు గురైన బాలుడు పల్లాపు తేజను పోలీసులు గుర్తించారు అన్నారు. బాలుడిని మరికొద్ది సేపట్లో ఆ కుటుంబానికి బాలుడిని అప్పగిస్తాం అని తెలిపారు. బాలుడు తప్పిపోయిన 24 గంటల్లో పోలీసుల పనితీరు కనపర్చి ఆచూకీ గుర్తించడం అభినందనీయం అన్నారు. జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్, డి.ఎస్.పి శ్రీధర్, పోలీస్ సిబ్బంది పనితీరుకు ఈ ఘటన నిదర్శనం అన్నారు.ఆ తల్లి మానసిక క్షోభతో తల్లడిల్లి పోయింది తెలిపారు. ప్రతి ఒక్కరు వారి వారి నివాసాలకు సీసీ కెమెరాలు విధిగా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.గత ప్రభుత్వంలో సీసీ కెమెరాలు మెయింటెనెన్స్ కు నగదు చెల్లించకపోవడంతో ఆ వ్యవస్థ కుంటుపడింది అన్నారు. పట్టణంలోని ప్రధాన కూడళ్ళు జనసాంద్రత ఎక్కువగా సంచరించే ప్రాంతాల్లో సీసీ కెమెరాలు వ్యవస్థను మెరుగుపరుస్తాం అన్నారు. ప్రభుత్వ, ఆయా స్వచ్ఛంద సేవా సంస్థల సహకారంతో సీసీ కెమెరాల వ్యవస్థ పై ప్రత్యేక దృష్టి పెట్టనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ భాగస్వామ్యం తోపాటు ప్రజల తోడ్పాటు ఉంటేనే ఈ వ్యవస్థలను బలోపేతం చేయగలం అన్నారు. ఎమ్మెల్యే వెంట పలువురు నాయకులు ఉన్నారు.

# రెవెన్యూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణతో పనిచేయండి

### జాయింట్ కలెక్టర్ కార్తీక్



నెల్లూరు, మనం న్యూస్: రెవెన్యూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణతో పనిచేయాలని జాయింట్ కలెక్టర్ కార్తీక్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో ఆత్మకూరు, రెవెన్యూ డివిజన్ పరిధిలోని తహశీల్దార్లు, సర్వేయర్లతో జేసీ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ రెవెన్యూ పరిధిలోని పెండింగ్ భూసమస్యలపై నిర్వహిస్తున్న గ్రామసభలు చాలా గ్రామాల్లో పూర్తయ్యాయని, ఇంకా పెండిరగ్‌లో వున్న గ్రామాల్లో కూడా సభలు పూర్తి చేయాలన్నారు. ఏ గ్రామంలో గ్రామసభ పూర్తయిన వెంటనే ఆ గ్రామసభలో వచ్చిన అర్జీల పరిష్కారంపై తహశీల్దారు, సర్వేయరు ప్రత్యేక దృష్టి పెట్టి వేగంగా పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. వచ్చేనెల 14లోగా అన్ని గ్రామాల్లో గ్రామసభలుపూర్తిచేసి, 30వ తేదీలోగా ఏ ఒక్క సమస్య పెండింగ్‌లో ఉండకుండా పరిష్కరించాలని ఆదేశించారు. కేంద్ర, రాష్ట్ర ప్రాజెక్టులకు భూసేకరణ వేగవంతం చేయాలన్నారు. రీసర్వేకు సంబంధించి ఎక్కువగా దరఖాస్తులు వస్తున్నాయని, మండల సర్వేయర్లు క్షేత్రస్థాయిలో సమస్యలను పరిష్కరించాలన్నారు. ఎఫ్‌ల్కెన్ సర్వే, పట్టా సబ్ డివిజన్ దరఖాస్తులు సర్వేయర్ లాగిన్‌లో పెండింగ్ ఉండకూడదన్నారు. తహశీల్దార్లు మ్యూటేషన్లు, చుక్కల భూముల సమస్య పరిష్కారం, రీసర్వే, ఫ్రీహోల్డ్ రీ వెరిఫికేషన్ మొదల్కెన అంశాలను అజెండాగా తయారుచేసుకుని పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణతో పనిచేయాలని సూచించారు. ప్రతిరోజూ కూడా రెవెన్యూ డివిజనల్ అధికారులు మండల స్థాయిలో పెండింగ్ అంశాలపై సమీక్ష చేయాలన్నారు. అలాగే ప్రతి సోమవారం నిర్వహించే ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో విఐపి ప్రోఫార్మా, సిఎంఓ గ్రీవెన్స్ అనే రెండు ఫార్మట్లు తయారుచేసుకుని అర్జీల పరిష్కారంపై దృష్టిపెట్టాలన్నారు. అన్ని అర్జీలను నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీల పరిష్కారంలో సాంకేతికంగా ఎదురయ్యే సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. రెవెన్యూ అధికారులందరూ బాధ్యతాయుతంగా పనిచేసి భూసమస్యల పరిష్కారానికి కృషిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా సర్వే అధికారి వై. నాగశేఖర్, ఆత్మకూరు ఆర్డీవో పావని, నెల్లూరు ఆర్డీవో అనూష, తహశీల్దార్లు, సర్వేయర్లు పాల్గొన్నారు.

# పునరావాసం చూపకుండా ఖాళీ చయించడం ఏంటి?

### సిపిఎం నాయకులు డిమాండ్



బుచ్చిరెడ్డిపాలెం ,(అక్టోబర్ 29),మనం న్యూస్: బుచ్చిరెడ్డిపాలెం పట్టణం గాంధీ నగర్ లో నివాసం ఉంటున్న పందుల పెంపకం దారులను ఖాళీ చేయించి వారిని జగనన్న కాలనీ చుట్టూ తిప్పడం దారుణమని సిపిఎం పార్టీ జిల్లా నాయకులు ముత్యాల గురునాథం ప్రశ్నించారు. మంగళవారం సిపిఎం పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ పట్టణంలో 30 సంవత్సరాలకు పైబడి పాములవాళ్లు పందులను పెంచుకుంటూ ఉన్నారని, కాలక్రమేణా వారు ఇంటి పనులు ,ఇటుకబట్టిలు పనులకి, చెక్క రిక్షాలు , సిమెంటు షాపుల్లో పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. గత కొంతకాలంగా రాజకీయ పార్టీల నాయకులు వారిని తమ సొంత అవసరాలకు ఉపయోగించుకుంటూ వారిని పెడమార్గం పట్టించారు అన్నారు. వారిలో మార్పు తీసుకుని వచ్చి సమాజంలో మనుషులుగా జీవించేందుకు కృషి చేయాల్సిన ప్రభుత్వం ఆ వైపు ప్రయత్నించలేదన్నారు. వారిని ఇక్కడ ఉన్న స్థానం నుంచి ఖాళీ చేయించి వేరే స్థలంలోకి మార్చాలనుకోవలన్నప్పుడు. మండల స్థాయి అధికారులు మరియు అఖిల పక్షం రాజకీయ నాయకులతో నిర్వహించి, ముందుగా పందులు పెంపకం దారులు ఎంతమంది ఉన్నారో గుర్తించి వాళ్ళలో ఆధార్, కార్డులు రేషన్ కార్డులు ఎంతమందికి ఉన్నాయో పరిశీలించి వారికి ఎన్ని ఇంటి స్థలాలు ఇవ్వాలని నిర్ణయించుకొని వారికి ప్రత్యేక స్థలం కేటాయించి అనంతరం వారిని ఇక్కడి నుండి తరలిస్తే సమస్య ఉండేది కాదని, అట్లా కాకుండా అధికారులే సొంత నిర్ణయాలు తీసుకొని మూడు రోజులుగా వారిని పట్టణంలో పలు ప్రాంతాలు తిప్పడం అక్కడ స్థానికులు వారు అక్కడ నివసించేందుకు అంగీకరించకపోవడంతో గందరగోళ పరిస్థితి ఏర్పడ్డాయి. స్థానికులు రోడ్డెక్కారు . ఇప్పటికైనా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డిచొరవ తీసుకొని అధికారులతో మాట్లాడి వారికి ఏదో ప్రాంతంలో స్థలం కేటాయించి అక్కడ వారిని ఉండేటట్లుగా చేయాలన్నారు. మూడు రోజులుగా వాళ్ళు నివాసాలు కోల్పోయి గర్భిణీలు, చిన్నపిల్లలు తీసుకొని పలు ప్రాంతాలు తిరగడం దారుణంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు చల్లకొలుసు మల్లికార్జున, షేక్ జానీ భాషా పాల్గొన్నారు.

# కృష్ణపట్నం పోర్టు వారు కంటైనర్ ద్వారా ఎగుమతులకు అవకాశం కల్పించాలి



ముత్తుకూరు, (అక్టోబర్ 29),మనం న్యూస్: ఆదాని కృష్ణపట్నం పోర్టు కంటైనర్ల ద్వారా బియ్యం ఎగుమతులు చేయుట గురించి స్థానిక నెల్లూరు జిల్లా జర్నలిస్ట్ భవన్ నందు నెల్లూరు జిల్లా రైస్ బిల్డింగ్ ఇండస్ట్రీ ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగావేలమూరి రంగయ్య నాయుడు, మునగ నాగేశ్వరరావులుమాట్లాడుతూనెల్లూరు జిల్లాలో ఈ సంవత్సరం వర్షాలు బాగా పడి పంటలు విపరీతంగా పండే అవకాశం ఉంది. అయితే పంటలు బాగా పండినప్పుడు బియ్యం కూడా ఎక్కువగా తయారు అవుతాయి. కావున సదరు నెల్లూరు జిల్లాలో పండిన వరి బియ్యం ఇతర దేశములకు కృష్ణపట్నం పోర్టు ద్వారా మేము పంపదలచు కుంటున్నామని తెలిపారు. కావున కృష్ణపట్నం పోర్టు వారు కంటైనర్ ద్వారా మాకుఎగుమతులకు అవకాశం కల్పించాలని కోరారు. గత సంవత్సరంలో పచ్చి బియ్యానికి ఉప్పుడు బియ్యానికి అనేకమైనటువంటి ఆంక్షలు, పన్నులు ఉండేవి ప్రస్తుతము కేంద్ర ప్రభుత్వం వారు బియ్యం పై ఆంక్షలును పన్నలను తీసివేసినారు. కావున మన జిల్లాలో ఉన్నటువంటి కృష్ణపట్నం పోర్టు ద్వారా బియ్యము పంపాల్సిన ఆవశ్యము ఏర్పడుతున్నది. ప్రస్తుతము ఎక్కడో సుదూరానున్న చెన్నై తూత్తుకుడి పోర్టుల ద్వారా బియ్యము పంపిస్తున్నాము. ఇది చాలా వ్యయ ప్రయాసలతో కూడిన పనిగా ఉన్నది. అందువలన సుదూర ప్రాంతమునకు రవాణా చేయ దలిస్తే ఖర్చులు విపరీతంగా పెరుగుతాయని తెలియజే శారు. ఇవన్నీ రైతుల మీద భారము పడుతున్నవే కావున నెల్లూరు జిల్లాలో ఉన్నటువంటి కృష్ణపట్నం పోర్టు ద్వారా బియ్యం ఎగుమతులుకు అనుమతి ఇవ్వవలసిందిగా ఆదాని పోర్టు వారిని కోరుతున్నాము అని వారు తెలిపారు.